కె.వారగారి
ఆయుర్వేద
మహాభృంగరాజ
తైలము
పెంట్రుకలనురాలనీయదు
తలబాధలనునివారించును

Regd. No. M. 1118

సంపుటం 46 సంచిక 85

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

శుక్రవారం 26-6-1959 THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

S. S. L. C. 1960

LIFCO ENGLISH NOTES
FULL NOTES AND QS. & ANS.
Price Rs. 3.00

LIFCO TELUGU NOTES
GENERAL AND SPECIAL
Price Rs. 3.00

LIFCO, Madras-17; M. Damodaram & Co., Appah Bldgs., Madras-1; Venkatrama & Co., Vijayawada & Branches; and Higginbothams, Rly. Stalls.

కేరళ వ్యవహారంలో ప్రస్తుతానికి కేంద్రం జోక్యం పెట్టుకోదు

ఈ విధమైన పరిస్థితిని తేల్చుకోడానికి ఎన్నికలే మార్గమని నెహ్రూ అభిప్రాయం

అన్నిరకాల రవాణాల సమస్యలకి పథకం తయారీ

ఉన్నతాధికారసంఘంనియమించ రవాణాభివృద్ధిమండలి నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 24: దేశంలో అన్నిరకాల రవాణాలను దీర్ఘకాలంమీద సంయోజితం చెయ్యడాన్నిగురించి తగు సూచనలతో ఒక పథకాన్ని తయారుచేసేటందుకుగాను, రవాణా అభివృద్ధిమండలివారు తమ ప్రథమ సమావేశంలో "స్వతంత్ర ఆర్థికవేత్తలను, సమర్థులైన నిర్వాహకులను" వేసి ఒక ఉన్నతాధికారసంఘాన్ని ఏర్పాటు చెయ్యడానికి నిశ్చయించుకున్నారు.

ఈ మండలికి కేంద్ర రవాణా మంత్రి శ్రీ ఎస్. పాటిల్ అధ్యక్షులు. ఆయన తన ప్రారంభోపన్యాసంలో ఈ రకమైన సూచనను చేశారు. అందుకు, ఆ కమిటీవారి, మండలివారు ఆమోదించారు.

దేశంలో రవాణా వ్యవహారాన్ని గురించి మనానీ కమిటీ కొన్ని సూచనలు చేసింది. రవాణా వ్యవహారం సమర్థమైన యూనిట్లను యేర్పాటుచెయ్యాలని, అటువంటి యూనిట్లను ముందుకాలంలో సహకార సంస్థలను అనుసరించిగాని, జాయింటు స్టాకు కంపెనీల క్రిందగాని, అభివృద్ధి చెందింప ఈ సంఘం చేసిన సూచనలలో ప్రధానమైంది, దీన్ని ఇప్పుడు ఈ మండలివారు మూక్తితః ఆమోదించారు. ఇటువంటి యూనిట్లను వ్యక్తిపరంగా వుండడానికి వీలు లేదని, అట్లు చెసిన పక్షంలో స్వార్థనివర్యాపాలు ఏర్పడగలవని, ఈ మండలివారు భావిస్తున్నారు. (మనానీ సంఘం నివేదికలో ఇటువంటి వ్యక్తి స్వామికానికి గూడా స్థానం వుంది. రాష్ట్రాలలో అట్లా వుండవచ్చునీగా అన్నారు. అంతర రాష్ట్రీయాన వ్యవహారం విషయంలోమాత్రం వాల్యుగ్గు బట్టి వుంటే నేగాని యూనిట్ కాదన్నారు.)

ఈ మండలివారు నేడు రైలు-రోడ్డు సంయోజనాన్నిగూర్చి గూడా చర్చించారు. ఈవిషయంలో ఉన్నతాధికార సంఘం విభాగాలు ఏమిటో తెలిసేదాకా తాళడం మంచిదని అనుకున్నారు. అయితే ఈలోగా 300 మైళ్ళకు మించిన దూరాలకు బల్లిను ఏపడలచుకున్నవారికి అభ్యనుజ్ఞలు ఇచ్చేయుంచు, రాష్ట్ర రవాణా అధికారులు, అంతరరాష్ట్ర రవాణా సంఘంతో చర్చించడం మంచిదని సలహా ఇచ్చారు.

విద్యావంతులయిన నిరుద్యోగులతో రవాణా సహకారాలను నెలకొల్పిందడాన్ని గూర్చి ఆలోచనలో వున్న ఆదర్శ పథకాన్ని వీరు ఆమోదించారు. ఈ పథకాన్ని అనుసరించి, ఈ రకం సహకారం లోని సభ్యులంతా, అందులో పనిచేసే వాళ్లుగా వుంటారు. ప్రతి ఒక్కరు సమాన విలువగల షేరులను వేసుకుంటారు. అందరికి జీతాలు ఒకే విధంగా వుంటాయి. ఈ పథకం ముంగుబొంబాయి, మద్రాసు, కేరళ, పశ్చిమ బెంగాలు, ఢిల్లీలలో అమలు జరిపి చూస్తారు.

ఈ సహకార సంఘాలకు భారత ప్రభుత్వం సహాయం చేస్తుంది. తక్కువ వడ్డీకి అప్పులు ఇస్తుంది. శిక్షణ ఏర్పాట్లు చేస్తుంది.

ఈ సారి సమావేశంలో వీరు రాష్ట్రాలలో మోటారుబస్సులపై పన్నులనుగూర్చి ఆలోచన చేస్తారు.

ఈ మండలి సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ ఎస్. కె. పాటిల్ ఇట్లా అన్నారు: దేశంలో రవాణా సౌకర్యాలను త్వరితగతిని అభివృద్ధి చెందింపవలసి వుంది. మూడో ప్రణాళికలో ఇందునిమిత్తం ఎక్కువ మొత్తాలు కేటాయింపబడగలవని ఆశిస్తున్నాను.

"దేశంలో సన్నకారు ఆపరేటర్లు సహకార సంఘాలుగా ఏర్పడుతున్నారు. ఇది ఇట్లా జరగడం ఎంతో బాగుంది. ఈ పద్ధతిని మనం ప్రోత్సహించాలి.

"సమర్థమైన రవాణా యూనిట్ల ఏర్పాటును ప్రోత్సహించవలసిందిగా రాష్ట్రాలను మేము ఎప్పుడో కోరివున్నాము. సహకార పద్ధతులను అనుసరించో, లేక మరి ఏ మార్గాన్నైనా అనుసరించో, ఇటువంటివ్యవస్థ ఏర్పాటు కావడం మంచిదనే మేము భావిస్తున్నాము. ఇట్లా ఏర్పడితే, పనికిమాలిన పోటీలు, అందువల్ల వచ్చే నష్టాలు తొలగిపోతాయి.

"సన్నకారు ఆపరేటర్లు సహకార సంఘాలుగా ఏర్పడుతూ వున్నందువల్ల రవాణా కార్యం బాగా జరుగుతోంది. 1956 మొదలులో దేశంలో 90 వేల బళ్ళు వుండేవి. ఇప్పుడు 1 లక్షా 30 వేలదాకా వున్నాయి. ఇవి చేరవేస్తున్న బరువులు మొత్తం 150% పెరిగాయి ఇందుకుకొంతభాగం కొత్త బళ్ళుగూడా కారణంఅని చెప్పవచ్చు.

"రైల్వేశాఖమన్య, రవాణా శాఖమన్య ఏదో రగడ పెరుగుతున్నట్లు దేశంలో చెప్పుకుంటున్నారు. ఇదంతట్టి అర్థంలేనిమాట. అటువంటి తగాదా ఇక్కడ ఏమీలేదు.

"దేశంలో రవాణా సౌకర్యాలు మహా కొరతగా వున్నాయి. ఈ కొరతను తీర్చడం ఎట్లాగో ఈ మండలి వారుఆలోచించాలి. దేశంలో మోటారు బళ్ళు అధికంగా తిరుగుతూండేయ్యే పద్ధతులను గూర్చిగూడా ఆలోచించాలి. ఈ బళ్లు దేశంలో అధికంగా ఉత్పత్తికాని పక్షంలో, రవాణా పరిక్రమ పెరగడమే అసాధ్యమై పోతుంది. బళ్లి ఉత్పత్తి పెరక్కపోవడానికి ఒక కారణం విదేశీద్రవ్యపు కొటకం; ఈ ద్రవ్యాన్ని మాచుకుంటే, ఈ లోపం చాలావరకు తీగుతుంది.

"పోతే జాతీయంగా రవాణా విధానం ఎట్లావుంటే బాగుంటుందో గూడా ఆలోచించాలి. ఈ విషయంలో ఈ మండలి చేయవలసినపని చాలావుంటుంది. అందుకోసమే ఉన్నతాధికార సంఘం నియామకం అవసరంఅని సూచిస్తున్నాను.

ఎద్దుగురు బాలురను బలిగొన్న చెరువు

ద్రోణాచలం, జూన్ 24:— ద్రోణాచలం తాలూకా కొచ్చెర్వు గ్రామంలో బోగం వెంకట్రాముడు (వయస్సు 10 సంవత్సరాలు), కోమటి వెంకట్రామయ్య (వయస్సు 10 సంవత్సరాలు), తిలారి రంగడు (వయస్సు 12 సంవత్సరాలు) అనే ముగ్గురు బాలురు ఈ నెల 21 వ చెరువులో పడి మరణించారు. చెరువు ఊరి పాలి మేరలో ఉన్నది. ఈ ముగ్గురు బాలురూ ఆడుకోటంపోయి ఈప్రమాదం పాలయినారు. పోలీస్ సబ్-ఇన్స్పెక్టరు శ్రీ జార్జి శవపరీక్ష చేశారు.

అల్వాల్ లో ఆధునిక నాటకశాల నిర్మాణం

నవకళాకేంద్రంచే ఉపసంఘం ఏర్పాటు

హైదరాబాదు, జూన్ 24:— అల్వాల్ నవకళా కేంద్రం ఈ నెల 21 వ తేదీన జరిగిన వార్షిక సమావేశంలో ఆధునిక నాటకశాలను నిర్మించాలని నిశ్చయించి స్థలసేకరణ నిమిత్తం అయిగురుతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు.

ఇంతేగాక ఈ సమావేశంలో సంగీత శాస్త్రంలో బోధన పరిశోధనలకు, స్వరాలలో గూర్చి ఉపన్యాసాలకు ఒక కార్యక్రమం ప్రారంభించాలనీ, రంగస్థల పరికరాల నిర్మాణమునకు కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలనీ నిశ్చయించారు. బాల విభాగమును ఏర్పాటు చేయాలని కూడా తీర్మానించారు.

బాలానంద సంఘం అధ్యక్షుడు శ్రీ యస్. రాఘవరావు కీలుబొమ్మలాటను ప్రదర్శించి వీనిని వివిధ శాఖల్లో కి అనుసరిస్తే బాగుంటుందని చెప్పారు.

ఈ సమావేశంలో ఈక్రింది వారిని నూతన కార్యనిర్వాహకులుగ ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శ్రీ యం. యస్. పద్మారావు, ఉపాధ్యక్షులు: శ్రీ హెచ్. బి. శర్మ, ప్రధాన కార్యదర్శి: శ్రీ బత్తుశ్రీరాం, సంయుక్త కార్యదర్శి: శ్రీ అర్జున్‌కుమార్, సభ్యులు: సర్వశ్రీ టి. కమలాకర్, సుబ్బారావు, జి. శేషం రాజు, జె. ఆర్. సత్యన్న.

సంఘ బాల కళాకారుడు మాస్టరు సుహేల్‌కుమార్ అకాల మరణమునకు సంతాపం తెలియజేశారు.

ముందు ఏమి జరుగుతుందో చెప్పలేనని ప్రధాని ప్రకటన

తుపాకి లైసెన్సుల రద్దు

ఎర్నాకులం, జూన్ 25: భారత ఆయుధాలచట్టం క్రింద ఇచ్చిన తుపాకి లైసెన్సులన్నిటినీ రద్దు చేస్తూ జిల్లా కలెక్టరు నేడు ఉత్తరువు చేశారు.

లైసెన్సులు వున్న వారందరూ వారి వారి తుపాకులను వెంటనే తమకు సమీపంలోవున్న పోలీసు స్టేషనులో అప్పగించాలని ఆ వుత్తరువులో వుంది.

రాష్ట్రంలో సాగుతున్నది ప్రజా విప్లవమని స్పష్టీకరణ

తిరువనంతపురం, జూన్ 25: కేరళలో కేంద్రప్రభుత్వం చెయ్యి చేసుకోవడం అంటూ ఎన్నడూ జరగదని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు స్పష్టంచేశారు.

ప్రధాన మంత్రి నేడు ఢిల్లీకి బయలుదేరారు. విమానం ఎక్కబోతూ వుండగా పత్రికా విలేకరులు వారిని కలుసుకొని కేరళ పరిస్థితిపై అనేక ప్రశ్నలు వేశారు.

ప్రధానమంత్రి ఈ విధంగా చెప్పారు:

"ఈ విషయంలో కేంద్రం ఉత్సాహం చూపిస్తోంది. ఇయితే ఇప్పుడు ఈ పరిస్థితిలో జోక్యం పెట్టుకొనే ఉద్దేశం మాత్రం కేంద్రానికి లేదు. ముందు ఏమి జరుగుతుందో నేను చెప్పలేను. ఎందుకంటే, పార్టీ మైనంతవరకు ఈ జోక్యాన్ని పెటుకోకుండా ఖండాలనే అంటిస్తున్నాము. ఈ జోక్యం పెట్టుకోవడం మాకు సుతరామూ ఇష్టంలేదు."

కేరళలో ప్రధానమంత్రి మూడు రోజులపాటు వివిధ రాజకీయవర్గాలతోను, మతవర్గాలతోను మంతనాలు సాగించారు. అవి పూర్తి అయినాయి. అందువల్ల నేటిఉదయం 8-15 నిమిషాలకు విమానంమీద ఆయన ఢిల్లీకి బయలుదేరి వెళ్లిపోయారు.

గవర్నర్ డా॥ రామకృష్ణారావు, ముఖ్యమంత్రి శ్రీ సంబూద్రిపాద్, ఇతరులైన రాష్ట్రమంత్రులు, నాయర్ సర్వీసు సొసైటీ నాయకుడు శ్రీ మన్నాత్ పద్మనాభం, కే. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ శంకర్, కేరళ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ గోవిందన్ నాయర్, ప్రభృతులు విమానాశ్రయానికి వచ్చి ఆయన్ను సాగనంపారు.

కొత్త ఎన్నికలు

"కేరళలో కొత్త ఎన్నికలు జరిపించవలసిందిగా మీరు సూచనవేమన్నా చేశారా?" అని విలేకరులు ప్రశ్నించగా "ఆ సూచించవలసిన పని నాదికాదు. అయితే అంతకంటే వేరే మార్గంమాడా లేదు. కేరళలో జరుగుతున్నటువంటి ఉద్యమం ఒక సవాలువంటిది. అటువంటి సవాళ్ళను ఎన్నికలద్వారానే ఎదుర్కొనవలసి వుంటుంది" అన్నారు.

తిన యీరాకవల్ కేరళలో పరిస్థితులు చల్లబడేదీ, లేనిదీ తాను చెప్పలేనని ఇంకో ప్రశ్నకు ఉత్తరం ఇస్తూ శ్రీ నెహ్రూ నిశేదంచేశారు.

అయితే ఈసమస్యను పరిష్కరించడానికి మీరేమన్నా ప్రతిపాదనలు చేస్తారా? అనగా ప్రధానమంత్రి ఇట్లా చెప్పారు "ఏవో కొన్ని అభిప్రాయాలువున్నాయి. ఈ అభిప్రాయాలను ఇటు ప్రభుత్వంగాని, అటు ప్రతిపక్షాలుగాని పూర్తిగా ఆమోదించాయని అనలేను. అదీగాక నేను ఇంగులో ఎవ్వరినీ ఒత్తిడిచెయ్యలేదు.

"ఇప్పుడు విద్యాచట్టం వుంచినుకొండి, అది బాగుండలేదని అంటున్నవారు ప్రభుత్వాన్నికలుసుకొని, తమకు బాగుండని ఏమిటో, దాన్ని గూర్చి చర్చలు సాగించవచ్చు. వారి అభ్యంతరాలు ఏమున్నా వుంటే, వాటిని సర్దుబాటు చెయ్యడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. ఈలోగా, అటువంటి అమలును వాయిదా వెయవచ్చు.

"కమ్యూనిస్టు ప్రభుత్వంపై ఆరోపణలువున్నాయి; అటువంటి సందర్భాలలో, ఎవరిమీద ఆరోపణ జరిగిందో ఆ నునిపిని, తిరు ప్రత్యుత్తరంచెప్పుకోనివ్వాలి; వాటినిగూర్చి చర్చించాలి.

"పోలీసు కాల్పులను గురించి నా అభిప్రాయంచాలాకాలంగా ఈవిధంగా వుంది. పెద్ద సంఘటనను గురించి విచారణ జరిపించాలి. ప్రభుత్వంవైపునుంచి ఆలోచించినా, ప్రజలవైపునుంచి ఆలోచించినా, అటువంటి విచారణలు జరగడం మంచిది. అట్లాకానిపక్షంలో, అనుమానం అనుమానంగానిల్చిపోతుంది.

"ఈ మూడురోజులు మంతనాలజరిపినత్యాత్తి, నామటుక్కు నాకు కేరళలో నాగుతున్నది, ప్రజావెల్లువ అనే అనిపించింది. ఈ ఉద్యమాన్ని మీరు సమర్థిస్తారా అని అడిగితే, నేను ఏమీ చెప్పలేగు. అందుకు అనేక కారణాలు వున్నాయి. కాని వెల్లువ విషయం ముఖ్యం.'

కేరళలో ఇంకా ఈ ఉద్యమంసాగుతూనే వుంటుందా? అనిఅడిగా 'వుండ్యమనా? అది ఇక్కడవుంది. నిరాఘాటంగా సాగుతూవుంటుంది. అందుకు తగిన అనుభవం అంతా ఇక్కడి సమకూరివుంది' అని శ్రీ నెహ్రూ సమాధానం ఇచ్చారు.

అయితే ఆయన ఇంకోమాటగూడా చెప్పారు: పికెటింగులు, ముఖ్యంగా

(4 వ పేజీ చూడుము)

మైసూరులో 13 బస్సుమార్గాలు ప్రభుత్వ స్వాధీనం

బెంగుళూరు, జూన్ 24: మైసూరుప్రభుత్వం 13 బస్సు మార్గాలను నేడు జాతీయంచేసింది. ఈ మార్గాల మొత్తం దూరం 2743 మైళ్లు. బెంగుళూరుజిల్లాలో అనెకాల్ పెడలో అంతా ఇందువల్ల బస్సులు ప్రభుత్వంపరం అయిపోయినాయి. దక్షిణదేశంలో మైసూరురాష్ట్రంలో ప్రభుత్వం నడుపుతున్నన్ని బస్సులను ఎవ్వరూ నడపడంలేదు.

భారతదేశం ఇట్లా చేస్తున్న రాష్ట్రాలలో ఈరాష్ట్రానిది మూడవ స్థానం. దాదాపు ఒక లక్షమైళ్ళ నిడివగల దారులు ఈరాష్ట్రప్రభుత్వం చేతుల్లో వున్నాయి. మొత్తం 1800 బస్సులు; అందులో పనిచేసేవాళ్ళు 8 వేలమంది. హైదరాబాదు, బొంబాయి రాష్ట్రాల నుంచి మైసూరు రాష్ట్రంలో చేరిన అన్ని ప్రాంతాలలోను బస్సులు జాతీయం అయిపోయాయి. పూర్వపు మైసూరు భాగంలో మాత్రం కొన్ని దారులే జాతీయం అయినాయి.

ఈ జాతీయీకరణ త్వరిత్వాన్ని ప్రారంభిస్తూ, ముఖ్యమంత్రి శ్రీ బెత్తి ఇట్లా అన్నారు. ఈ విషయంలో మేము తొందరపడటం వుండదు. మాకష్టాలు, ఎదిరికష్టాలు, ఎదిగే పనిచేసినా చేస్తాము.

ఈపని జరిగవతిర్వాత్తి, ఇంతకుముందు ఈమార్గాలలో బస్సులు నడిపిస్తున్న యజమానులు, మైసూరుప్రభుత్వం ఈ చర్యను సవాలు చేస్తూ, హైకోర్టులో రిట్ దరఖాస్తు వేశారు. రీజియనల్ ట్రాన్స్‌పోర్టు అథారిటీకి, మైసూరు ప్రభుత్వానికి, ఈ బస్సుమార్గాలలో బస్సులను నడిపే అధికారాన్ని ఇచ్చే అధికారం ఎక్కడదని వారు ఇందులో ప్రశ్నించారు.

ఈదరఖాస్తును గురించి జూన్ 26 న విచారణ జరుగుతుంది. ఎక్ - ప్పార్టీ పద్ధతిన ఇవ్వవలసిందిగా దరఖాస్తుదార్లు అర్థించారుగాని కోర్టువారు ఇవ్వలేదు.

రుమేనియాలో భారతరాయబారిగా నియుక్తుడైన శ్రీ కృష్ణమాచార్య జూన్ 24-వ రు మేనియా అధ్యక్షుడు శ్రీ జార్జి మారర్ కి అధికారపత్రాలను సమర్పించారు.

దక్షిణాఫ్రికా వర్ణ విద్వేషవిధానం

లండన్‌లో నిరసన

లండన్, జూన్ 24: దక్షిణాఫ్రికా ప్రభుత్వవర్ణ విద్వేషవిధానానికి నిరసనగా ఇక్కడి దక్షిణాఫ్రికా భవనం (రాయబారి కార్యాలయం) ముందు ఈరాత్రి ఆఫ్రికన్లు పికెటింగు ప్రారంభించారు.

దక్షిణాఫ్రికా కాంగ్రెస్ విజ్ఞప్తి ననుసరించి ఈ నిరసన ప్రదర్శనోద్యమం ప్రపంచ మందంతటా జరగనున్నది. ఈ నెల 26 న 'దక్షిణాఫ్రికా స్వాతంత్ర్యదినం' జరగనున్నది.

లండన్లో పికెటింగు చెస్తున్నవారు, 'బానిసలచేత తియాగుచేయించిన దక్షిణాఫ్రికావస్తువులను బహిష్కరించండి,' అని వ్రాసివున్న అట్టలను పట్టుకొన్నారు.

కలకత్తాలో సమ్మె

ప్రభుత్వ ఆహార విధానానికి నిరసన

కలకత్తా, జూన్ 25: ప్రభుత్వ ఆహార విధానానికి నిరసనగా, ధరల పెరుగుదల, ఖామ నిరోధకమండలిచేసిన నిబ్బంధనిని పురస్కరించుకుని, వర్తకులు ఈ వేళ ఉదయం గం. 6 లకు సమ్మె ప్రారంభించారు.

నగరంలో ట్రాములు, బస్సులు మొదలైన రవాణా సదుపాయాలన్నీ స్తంభించిపోయాయి.

ధరల పెరుగుదల, ఖామనిరోధక సంఘంలో ప్రజా సోషలిస్టుపార్టీతప్ప మిగతా నామపక్షాలన్నీ చేరాయి.

సమ్మె ప్రారంభానికి పరిగ్గా 48 గంటలక్రితం ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ బియ్యం ధాన్యం కంట్రోలు సరలు తాత్కాలికంగా రద్దుచేసినట్లు ప్రకటించారు. కాని ఈ చర్యను తీసుకోవటంలో ప్రభుత్వ ఉద్దేశం ధాన్యం నిల్వలుచేసే వారిని అక్రమ వ్యాపారసులను కొపాడటమేనని ప్రతిపక్ష సభ్యుడు ఒకరు అన్నారు.

సమ్మె సందర్భంలోఏవైనా అవాంతర పరిస్థితులు సంభవిస్తే ఎదుర్కొనలిగేందుకు వేకువజామునుంచి పోలీసులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రభుత్వ బస్సులు, ఆహారశాఖ వాహనాలు పోలీసుల ఆధీనంలో ఉంచారు. వీధులలో పోలీసులు గస్తీ తిరుగుతున్నారు. ముఖ్యమైన చోట్లకాపలా ఉన్నారు. సమ్మె మూలంగా విమానయానానికికూడా ప్రతిబంధకం కలిగిందిగాని, ఆయా విమాన సంస్థలు ప్రయాణికులను ఉదయమే తమ మోటారు వాహనాలలో విమానాశ్రయానికి తీసుకువచ్చారు. మధ్యాహ్నం ప్రయాణికులకు భోజన సదుపాయాలుఏర్పాటు చేశారు.

సమ్మె నిర్వాహకులు, రైల్వేశాఖను మినహాయించినప్పటికి, పికెటింగ్ జరుగుతున్నందువల్ల పిల్లా హోరా స్టేషన్లలో రైళ్లి రాకపోకలు తాత్కాలికంగా రద్దు అయ్యాయి.

ధర్మవరం స్టేషన్‌లో రైలు ప్రమాదం

కొలంబో రేవులో హఠాత్తుగా సమ్మె

కొలంబో, జూన్ 25: ఈ రేవులో పనిచేస్తున్న దాదాపు 9000 మంది కార్మికులు నిన్న హఠాత్తుగా సమ్మె జరిపినందున పనులు స్తంభించిపోయాయి.

గవర్నరు జనరల్ శ్రీ ఆలివర్ గుణతిలకే ప్రధాని శ్రీ సాలమన్ బండారనాయకే సలహాను పురస్కరించుకొని, ఈ వేళ నౌకా, పదాతిబలాల సైనికులను రేవులో పనుల నిర్వహణకు పంపనా సిందిగా ఉత్తరువులు జారీచేశారు.

కార్మికులు తమ జీతాలవిషయమై రేవుఅధికారులను కలుసుకొనిమాట్లాడిన తరువాత నిన్న సమ్మె జరిపారు.

గూడ్సుబండి ఇంజన్‌తో కాట్పాడి ప్యాసింజర్ ఢీకొన్నందున ఒకని మృతి: 5 గురికి గాయాలు

మద్రాసు, జూన్ 25: ఇవ్వాళ ఉదయం ధర్మవరం స్టేషనులో నిన్న సాయంత్రం పాకాలలో బయలుదేరిన కాట్పాడి - ధర్మవరం పాసింజరు బండి సీళ్లతోండందగ్గరకు వెళ్లే గూడ్సుబండి ఇంజన్‌లో ఢీకొన్నది. తత్ఫలితంగా ఒక వ్యక్తి మరణించాడు. అయిదుగురు గాయపడ్డారు. అందులో ఒకరికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

ధర్మవరం దక్షిణ రైల్వేలోని చెంగుగూడు సంతికలి క్షేత్రంలో సంతికలకు 68 మైళ్లలో వుంది.

ఈ ప్రమాదంలో పాకాల సేవన్ కమ్మరి శ్రీ మాణిక్యం చనిపోయాడు. పాకాల స్టేషన్ బాయిలరీ లుకెసీ శ్రీ గోపాలస్వామికి బాగా దెబ్బలు తగిలాయి. గూడ్సుబండి ఇంజ్ ఫైర్మన్ మహబూబ్ ఖాన్, పాసింజరు ఇంజన్ ఫైర్మన్ శ్రీ పి. కృష్ణయ్య, ఆంధ్రా విద్యుచ్ఛక్తిశాఖకు చెందిన శ్రీ కె. వారాయణశాస్త్రి (చంద్రగిరి) శ్రీ కె. ఎస్. కృష్ణారావుగారి మూడు సంవత్సరాల బిడ్డకు దెబ్బలు తగిలాయి. గాయపడిన వారందరికి తక్షణం వైద్యచికిత్స జరిగింది.

చెంగుగూడులోని రైల్వేల గవర్నమెంటు ఇన్స్పెక్టరు రెపుధర్మవరంలో ఈ ప్రమాదంగూర్చి విచారణ జరుపుతారు.

నేడే ప్రారంభము

మద్రాసు నగరములో 4వ కార్యాలయము

భాగస్వామ్య ఖాతాదారుల సౌకర్యార్థం

26, ఆదియప్పనాయన్ వీధి, మద్రాసు 1 లో

నేడొక కార్యాలయము తెరుచుచున్నాము.

అన్నిరకముల స్టాంపింగు వ్యాపారము జరుపబడును.

ది ఆంధ్రా స్టాంప్ అండ్ పేపర్ మర్చెంట్స్

టి. ఆర్. భగవత్ బి. ఏ., బి. ఎల్.

జనరల్ మేనేజర్.

ALOOBLIGHT 26/7

టెండరు నోటీసు

గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకా, పర్చూరు గ్రామములో శ్రీ యార్లగడ్డ రామన్న హైస్కూలు బిల్డింగు కట్టుటకు వారి 10-7-59 వరకు టెండర్లు కోరబడుచున్నవి. ఎస్టిమేట్లు ఇతర వివరములు పనియాలు కొరకు సేకులో మా ఆఫీసులో యెప్పుడైనను చూచుకొనవచ్చును.

ఎస్టిమేటు	డిపాజిట్టు	టెండరు దాఖలు చేయు ఆఖరు తారీఖు నేదీ
రు. 1,25,000	రు. 6000	10-7-59 సాయంకాలం 5 గంటలు

టెండరు తెరచునది 10-7-59 సాయంకాలం 5-15 గం.

టెండరు పరీ టెండరు నిడుము.

పని పూర్తిచేయు కాలము ... ఒక సంవత్సరం లోపల.

యార్లగడ్డ రామనాథబాబు

కిరస్వాంటెంటు.

కొరంచేడు, 19-6-59. } శ్రీ యార్లగడ్డ రామన్న హైస్కూలు కమిటీ.

ఆంధ్రప్రదేశ్ ప్రాంత్యం

సాంకేతిక విద్యాశాఖ

ప్రభుత్వ లలితకళలు, వాస్తుశాస్త్రముల కళాశాల, గవర్నమెంటు ఫోర్టు, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్.

హైదరాబాద్ సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు ఆధ్వర్యంలో గల హైదరాబాదులోని ప్రభుత్వ లలితకళలు, వాస్తుశాస్త్రముల కళాశాలలో దేనికోర్సులలో ప్రవేశం కొరకు అర్హులైన అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుతున్నవి. కళాశాల 1959 జూలై 1-వ తేదీన తిరిగి తెరువబడగలదు. కళాశాలలో వసతిగృహం వుండగలదు. బాలురకు మాత్రమే వసతి గృహం సౌకర్యాలు కల్పించబడగలవు. బాలబాలికలకు గ్రంథాలయ సౌకర్యాలు విభిన్నరకాల ఆటలకు తగు ఏర్పాట్లుకూడా చేయబడగలవు. బాగా యోగ్యతలు గల శిక్షణ సిబ్బంది, స్టూడియో సౌకర్యాలు, విద్యార్థులకు వ్యక్తిగతంగా కూడా బోధించడం యీ కళాశాల ప్రత్యేకతలు. దరఖాస్తు ఫారాలను ఫారం ఒకటికి నాలుగు అణాల చొప్పున చెల్లించి హైదరాబాద్ గవర్నమెంట్ ఫోర్టులోని ప్రభుత్వ లలితకళలు, వాస్తుశాస్త్రముల కళాశాల ప్రిన్సిపాలు కార్యాలయం నుంచి పొందవచ్చును. దరఖాస్తులను పై కళాశాల ప్రిన్సిపాలుకు 1959 జూలై 20-వ తేదీవరకు దాఖలు చేయవలెను.

కోర్సుల వివరాలు	కాల పరిమితి	ప్రవేశానికి అవసరమైన కనీస విద్యాయోగ్యతలు	ట్యూషన్ ఫీజు
1	2	3	4
1. లలితకళలశాఖ 1. డ్రాయింగ్, పెయింటింగ్ సర్టిఫికెటు కోర్సు	3 సం॥లు	7-వ తరగతి పరీక్షలో ఉత్తీర్ణులు కావలెను. అయితే చిత్రలేఖనం లో పరిజ్ఞానంగల మెట్రిక్యులేషన్ ప్రాధాన్యత ఇవ్వబడగలదు.	మొదటి సం॥ 2.69 రెండవ సం॥ 3.06 మూడవ ,, 3.94
2. మోడలింగ్, శిల్పకళ సర్టిఫికెటుకోర్సు	,,	,,	,, ,, ,,
2. అప్లయిడ్ ఆర్టు శాఖ 1. వాణిజ్య చిత్రకళలు సర్టిఫికెటుకోర్సు)	,,	,,	,, ,, ,,
2. అప్లయిడ్ డిజైన్ సర్టిఫికెటుకోర్సు)	,,	,,	,, ,, ,,
3. వాస్తుశాస్త్ర శాఖ సర్టిఫికెటుకోర్సు)	,,	చిత్రలేఖనంలో ఆసక్తి వుండి లెక్కలు (వాయ్యర్) పిచ్చికంగా తీసుకొని మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణులు కావలెను.	,, ,, ,,
4. డ్రాయింగ్, మాస్టర్ల ఉపాధ్యాయుల శిక్షణ కోర్సు 1. హయ్యర్	1 సం॥రం.	ఆర్ట్స్, అప్లయిడ్ ఆర్టు క్రాఫ్ట్స్‌లో ఇంటర్మీడియేట్ సర్టిఫికెటు కోర్సుగాని లేక దానితో సమానమైన పరీక్షలో గాని ఉత్తీర్ణులు కావలెను.	,, ,, 6.50
2. లోయర్	ఒక సం॥రం॥	తెలుగులో 7-వతరగతి పరీక్షి, ప్రభుత్వ సెకండరీ గ్రేడ్ (హయ్యర్) డ్రాయింగు పరీక్షలో గాని లేక దానితో సమానమైన పరీక్షలో గాని ఉత్తీర్ణులు కావలెను.	,, ,, 5.50

డ్రాయింగ్, మాస్టర్ల ఉపాధ్యాయుల శిక్షణకోర్సు మినహా పై అన్ని విభాగాలలోని డిప్లొమా, అడ్వాన్సు డిప్లొమా కోర్సులలో ప్రవేశాలు, 1958 ఏప్రిల్ 24-వ తేదీ 1058 వ సంఖ్యగల జి. ఓ. ఎం. ఎస్. కు పూర్వం అమల్లో ఉండిన నిబంధనల ననుసరించి లభింపజేయబడగలవు.

సరువు కోర్సులలో కాజువల్ విద్యార్థులకు శిక్షణ సౌకర్యాలు కూడా కల్పించబడగలవు.

అ. పెయింటింగ్ ఆ. శిల్పకళ
ఇ. వాణిజ్య చిత్రకళ ఈ. ఫోటోగ్రఫీ
ఉ. ఆర్టిస్టిక్ బుక్ బైండింగ్ ఊ. ఫొటోగ్రఫీ
ఎ. నిర్మాణ పని. ఏ. చిత్ర పని.
ఐ. విండో డిస్‌ప్లే పని.

ప్రతి విభాగంలో కూడా పరిమితంగా మాత్రమే స్థానాలు లభించగలవు.

కాజువల్ విద్యార్థులకు హాజరును తెలుపు పత్రము జారీ చేయబడగలదు.

గమనిక :-అ. ప్రవేశం కొరకు అవసరమైన సందర్భాలలో ప్రిన్సిపాల్, డ్రాయింగ్ పరీక్షను ఏర్పాటు చేయగలడు.

ఆ. అర్హులైన విద్యార్థులకు బర్సరీలు, స్కాలర్ షిప్పులు, ఫ్రీ షిప్పులు, పరం ఫ్రీషిప్పులు కూడా లభింపజేయ బడగలవు.

ఇ. ప్రవేశ సమయంలో వాస్తుశాస్త్రంలో ప్రవేశం పొందిన విద్యార్థులు తప్ప ప్రతి విద్యార్థి రూ 5/- లు కామన్ పైకొన్ని డిపాజిట్ చేయవలెను. వాస్తుశాస్త్రంలో ప్రవేశం లభించిన విద్యార్థుల కొరకు కామన్ పైకింగా రూ 20 లు నిర్ణయించినవి.

ఈ. ఇతర వివరాలను దిగువ పంతకం చేసినవారికి వ్రాసి తెలుసుకోవచ్చును.

(సం) ప్రిన్సిపాల్.

ప్రభుత్వ లలితకళలు, వాస్తుశాస్త్రముల కళాశాల, హైదరాబాదు - దక్కన్.

ప్రాచీన రచనల ముద్రణలో లోపాలు

సవరించాలని అష్టావధాని విజ్ఞప్తి

కాకినాడ, జూన్ 19: ఆన్ని యాదులు మేధా పరిశ్రమలను అధ్యయనించిన వారింతవరకు ఏమీలేదు. వారి గ్రంథాల ముద్రణలో కొన్ని పాలు కొర్వవడ్డవి. వారిలో పంచకావ్యం ప్రచురించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది" అని అష్టావధాని శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి పురావస్తు శాఖ పౌర సమ్మానానికి తాను కృతజ్ఞత తెలుపుతూ సూచించారు.

శ్రీ శాస్త్రి గారిని నూతన వస్త్రములతో శ్రీ పంటు భాస్కరరావు సన్మానించి, స్వాగతపత్రం సమర్పించారు. శ్రీ విశ్వనాథ నరసింహం, శ్రీ గుప్పూరి సూర్యనారాయణశాస్త్రి, శ్రీ చిగురుకూరి పాపయ్యశాస్త్రి, కవి నార్వ శ్రీరాముల విశిష్టతను వివరించారు. శ్రీ పూసపాటి విశ్వేశ్వరశాస్త్రి గ్రాంథికం అలవర్చుకోకపోతే మహాభారతం వంటి గ్రంథాలను చదివే అర్హతకూడా ఉండదన్నారు. అష్టావధాని రచించే కృష్ణ భారతం సంఘర్షణ ప్రచురణకు ఆంధ్ర ప్రజలు సహకరించాలని కోరారు. శ్రీ అనంతపంతుల రామలింగశాస్త్రి, శ్రీ కోట్ల సీతారామయ్య నాయుడు, ప్రసంగించారు. శ్రీ కొకపర్తి కృష్ణశాస్త్రి కోకలు చదివారు. శ్రీయుతులు పాతూరి లక్ష్మీనారాయణ, వేదాల వెంకటరావు, కొంపెల్ల కృష్ణమూర్తి, ప్రభృతులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి మాట్లాడుతూ ఆంధ్రసాహిత్య పరిషత్తు నిర్వహిస్తున్న సూర్యరాయాంధ్ర నిఘంటువు ప్రచురణ ఇక ఆఖరు భాగములో నున్నదని, అది పూర్తి కావడానికి ప్రజలు సహాయపడాలని విజ్ఞప్తి చేశారు. భాషా పరిణామాలలో దేనితోనూ తమకు వైరం లేదన్నారు.

శ్రీ దంటు భాస్కరరావు వందన మర్పించారు.

ద్రోణాచలంకు మంచి నీటి సరఫరా స్కీము

తాలూకాలో చెరువుల మరమ్మతు

కాంగ్రెసుసంఘం విజ్ఞప్తి

ద్రోణాచలం, జూన్ 20: పట్టణానికి మంచినీటి సరఫరా పథకం మంజూరు చేసి తాలూకాలోని వెంకటాపురం, ప్యాపలి, కొచ్చెరు చెరువుల సభివృద్ధి చేయాలని, వెలుగుర్తి చెరువు పునర్నిర్మాణం చేయాలని ప్రభుత్వానికి తాలూకా కాంగ్రెసుసంఘ సర్వసభ్య సమావేశం నేడు విజ్ఞప్తి చేసింది. శ్రీజొన్నలగడ్డ పద్మనాభయ్యశెట్టి అధ్యక్షతన వహించారు.

శ్రీ బి. పి. శేషారెడ్డి సమావేశం ప్రారంభించారు. శ్రీ బి. శివరామకృష్ణారెడ్డి ప్రతినిధులకు వసతిసౌకర్యాలు కలిగించారు. జిల్లా కాంగ్రెసు ప్రముఖులు శ్రీ సి. యం. రామయ్య ప్రభృతులు పాల్గొని సలహాలిచ్చారు.

తాలూకాలోని మూడు ఫిర్కాలకు జాతీయ విస్తరణ పథకాలు మంజూరు చేయాలని నిశ్చయించినందుకు అభినందిస్తూ మిగతా రెండు ఫిర్కాలకు కూడా మరో బ్లాక్ మంజూరు చేయాలని కోరుతూ తీర్మానించారు. వెలుగుర్తికి విద్యుత్ సరఫరా త్వరలో ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. వెలుగుర్తు-ఎంబాయి రోడ్డు మరమ్మతు చేయాలని, కోరారు.

శ్రీ పద్మనాభయ్యశెట్టి వందనమర్పించారు.

పన్ను సంపద పెంపొందాలి

పిడతల రంగారెడ్డి విజ్ఞప్తి: జె. కృష్ణాపురంలో ప్రదర్శన

కంభం, జూన్ 18: జె కృష్ణాపురపు పేట జాతీయ విస్తరణ ప్రణాళిక అధ్వర్యాన జె. కృష్ణాపురంలో పశు ప్రదర్శన జరిగింది. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి దీనికి ప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీ మట్టా వంకటసుబ్బయ్య గుప్త అధ్యక్షత వహించారు.

శ్రీ జి. యం. హారిస్ స్వాగతమిస్తూ బ్లాక్ ప్రాంతంలో జరిగిన అభివృద్ధిని సమీక్షించారు. శ్రీ రంగారెడ్డి మాట్లాడుతూ రైతులకు పశుసంపద చాలా ముఖ్యమని ఇది పెంపొందినిచే స్వయపాయాభివృద్ధి జరుగుచేరదని చెప్పారు.

ఇటువంటి ప్రదర్శనలు రైతులను ఉత్తేజపరుచగలవన్నారు. పన్నులభారం గురించి ప్రజలు విచారించరాదని, ఆ సొమ్ము ప్రాజెక్టులు, రోడ్లు, బంతెనలు, ఫ్యాక్టరీలు, నిర్మాణానికి ఖర్చులలోనిదని గుర్తించాలని కోరారు. పశుకొరసేద్యం విచ్ఛిన్నమని, దీనిపై జరిగే గుప్ప ప్రచారం నమ్మరాదని మనచించారు.

మేలురకం పశువులు గలిగి తెచ్చిన వారికి శ్రీ డి. పాండురంగారెడ్డి బహుమతులు పంచారు. అధ్యక్షులు పశువినిస్తూ ప్రభుత్వం కిలుగ జీవి సదవకాశాలను జారవిడుచుకోరాదని చెప్పారు.

పాత నేరస్తుడి అరెస్టు

ఒంగోలు, జూన్ 23: ఒంగోలు స్టేషనులో 10 ఎం॥ బాలు జరి రైలు ఎక్కుతుండగా అమ్మ బంగారు జడకు పెట్టలను కొట్టివేసిన నేరానికి జి. గోపయ్య అనే పాత నేరస్థుణ్ణి స్వేచ్ఛ పోలీసులు అరెస్టు చేశారు. స్వ. వి.

నల్లగొండ జిల్లాలో అధికోత్పత్తి పోటీలు

కలెక్టరుచే కొత్త పథకం అమలు

హైదరాబాదు, జూన్ 20: అభివృద్ధి కేంద్రాలు గల ప్రాంతాలలో అధికోత్పత్తి పోటీలలో పాల్గొనడానికి జిల్లా కలెక్టరు ఒక కొత్త పథకాన్ని ప్రవేశపెట్టారు.

ఈ పథకాన్ని అనుసరించి, ఖరీఫ్, రాబి, జొన్న పంటలకు, అపి, నేపి వరి పంటలకు పోటీలు ఏర్పాటు చేస్తారు. ప్రతి తిరుగుంలో పండించిన పంటలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు ఉంటాయి. ప్రతి అభివృద్ధి కేంద్రం ప్రాంతంలోను ఎక్కువ పంట పండించినవారికి ఈ బహుమతులు ఇస్తారు. బహుమతులు వ్యవసాయ పరికరాల రూపంలో ఉంటాయి.

ప్రతి గ్రామసేవకుడు తాను పనిచేసే ప్రాంతంలోని ప్రతి గ్రామంనుంచి ఒక రైతును ఎన్నుకొని, నమోదు చేసుకుంటాడు. ఈ పనిఅంతా పంట ఇంకా రెండు నెలలకు వస్తుందనగా పూర్తి అవుతుంది. పంట వచ్చినతరువాత ఎవరి భూమిలో ఎకరానికి ఎంత పండిందో నిర్ణయించడానికి పరిశీలకుల సంఘం ఉంటుంది. జిల్లా మొత్తంమీద ఉన్న అన్ని అభివృద్ధి కేంద్ర ప్రాంతాలకు కలిపి 84 బహుమతులు ఉన్నాయి.

ఆస్పత్రినుంచి శ్రీ అల్లూరి విడుదల

హైదరాబాదు, జూన్ 28: కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు చికిత్సపొంది ఇవ్వాళ ఉస్మానియా ఆస్పత్రినుండి ఇంటికి వచ్చేశారు. వీరు మూత్రికోశ వ్యాధికి శస్త్రచికిత్స 15 నుండి చికిత్స పొందారు.

శ్రీరాజు జూన్ 27 వ ఇక్కడ నుంచి ఢిల్లీ వెళ్ళి జులై 2 వ తేదీన పార్లమెంటరీ రాయబారవర్గంతో కలిసి తూర్పు యూరప్ దేశాల పర్యటనకు వెడతారు. స్విట్జర్లాండ్ వెళ్ళి వైద్య పరీక్ష చేయించుకోవాలని కూడా శ్రీ రాజు అనుకుంటున్నారు. అక్కడ చికిత్సపొందిన అనంతరం సెప్టెంబరులో తిరిగి వస్తారు.

దలైలామాతో జయప్రకాశ్ చర్చలు

ఈ 28 న నెహ్రూను నివేదన

ముస్సూరీ, జూన్ 23: శ్రీ జయప్రకాశ్ నారాయణ్, దలైలామాతో నేడు రెండు గంటలసేపు చర్చలు జరిపారు.

నిన్న ప్రారంభమైన యీ చర్చలు యిన రోజూడా యింకా అసమగ్రంగానే ఉండిపోయాయి. వీరు భేటీలు మళ్లీ రేపు మాట్లాడుకుంటారు.

శ్రీ నారాయణ్, యీ నెల 28 న శ్రీ నెహ్రూను కలుసుకొని, తమ చర్చలను గురించి ఆయనకు తెలియజేయగల్గారని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

నీర్ సిల్కు ఫాక్టరీ కార్మికుడు అరెస్టు

హైదరాబాదు, జూన్ 20: నీర్ పూర్‌లోని నీర్ సిల్కు ఫాక్టరీనుండి పస్పెండుఅయిన కార్మికుడు సి. పి. పోచయ్య అనేవానిని 16 వ తేదీన సి. ఆర్. పి. సి. 151 శిక్షణక్రింద అరెస్టు చేసినట్లు పోలీసు కేంద్ర కార్యాలయానికి చేరిన వర్తమానంద్వారా తెలుస్తోంది. జూన్ 15 తేదీన జోహెన్, రాంనూరాత్ అనేవారిని కొట్టినందుకు ఈ అరెస్టు జరిగినట్లు తెలుస్తోంది.

కొత్త ఛీఫ్ సిటీ మాజిస్ట్రేటు

హైదరాబాదు, జూన్ 24: శేలపురంలోవున్న జిల్లా జడ్జి శ్రీ ఆర్. భాస్కరరావుకు శెలవును రద్దుచేసి కొనుటకు అనుమతించి వారిని శ్రీ నందగిరి వెంకట్రావుస్థానే హైదరాబాదు ఛీఫ్ సిటీమాజిస్ట్రేటుగా నియమించారు. శ్రీ వెంకట్రావును తూర్పుగోదావరి జిల్లా జడ్జిగా వేశారు.

భువనగిరిలో పంచాయతీఎన్నికలు

62 లో 49 కాంగ్రెసు స్వాధీనం

హైదరాబాదు, జూన్ 24: భువనగిరి తాలూకాలో 62 పంచాయతీలకు 49 పంచాయతీలు కాంగ్రెసు స్వాధీనం అయ్యాయి. మిగిలిన 13 కమ్యూనిస్టులకు వెళ్ళాయి. భువనగిరికి నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టుల కోట అని అంటూ వుండేవాగు.

కాంగ్రెసు అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించినందుకు ఓటర్లను భువనగిరి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. పురుషోత్తంరెడ్డి అభినందించారు.

ప్రజలలో కమ్యూనిస్టులకు పలుకుబడి తిన్నగ్గోండటానికి ఇక్కడ కాంగ్రెసు విజయమే నిదర్శనం అని శ్రీ రెడ్డి అన్నారు.

కలపర్రు పంచాయతీ

కలపర్రు, జూన్ 20: కలపర్రు పంచాయతీ పథ్యులుగా శ్రీయుతులు కడిమి వంకటేశ్వరరావు సూపెల్లి ఫ్రాంచేసు, బి. శ్రీకృష్ణమూర్తి, జోసు ఆంజనేయులు, నవపారిస్టు చంద్రశేఖరరావు, రంగా సత్యనారాయణ, పామిరెడ్డి వెంకటరెడ్డిగారలు ఎన్నికైనారు.

పరవాడలో అగ్నిప్రమాదం

400 ఇళ్ళు దగ్ధం

పరవాడ, జూన్ 21: పరవాడ గ్రామంలో నిన్నజరిగిన అగ్ని ప్రమాదంలో 400 ఇండ్లు పరశురామప్రతీతి అయినవి. సుమారు రు 1 లక్ష నష్టం సంభవించింది. ఇదే గ్రామంలో సుమారు ఆరునెలల కిందట అగ్ని ప్రమాదం జరిగింది. నిన్నటి అగ్ని ప్రమాదంలో నష్టపడినవారిలో చేదలకు శ్రీయుతులు గండి రామనాయుడు గండి సింహాబలంనాయుడు కంకటాల సూర్యనారాయణ తిరిగిరి వర్తకులు నిన్నటినుంచీ బియ్యం పంచిపెడుతున్నారు.

ప్రత్తిపాడు హరిజన పేటలో అగ్నిప్రమాదం

ద్రాక్షారామ, జూన్ 23: తూర్పుగోదావరిజిల్లా ప్రత్తిపాడు హరిజన పేటలో ఈనెల 21 వ జరిగిన అగ్నిప్రమాదంలో 40 ఇండ్లు పరశురామ ప్రతీతి అయినవి. సుమారు రు 5 వేల నష్టం సంభవించింది.

ప్రస్తుత పురపాలక సంఘాల అధికారవ్యవధి

కొత్తచట్టం అమలులోకి వచ్చేదాకా పెంచాలనివిజ్ఞప్తి

ఏలూరు, జూన్ 18: ప్రస్తుతం అధికారంలో ఉంటున్న పురపాలక సంఘాల అధికార వ్యవధిని పురపాలక సంఘాల కొత్తచట్టం అమలులోకి వచ్చేదాకా పొడిగించవలసినదిగా ప్రభుత్వానికి ఏలూరు పురపాలక సంఘం విజ్ఞప్తి చేసింది. ప్రజాభిప్రాయ సేకరణకు ప్రభుత్వం ప్రకటించిన పురపాలక సంఘాల బిల్లును పరిశీలించేందుకు జరిగిన ఈ సమావేశానికి శ్రీ రామరాజు వెంకట్రావు అధ్యక్షత వహించారు. ఇదివరకటి పురపాలక సంఘాల అధ్యక్షులూ పదవీవిరమణచేసిన గౌరవోద్యోగులవంటి పెద్దలకు పురపాలక సంఘాలలో రెండు స్థానాలను ప్రత్యేకించే సంగతిని ప్రస్తావించి ఇప్పటి స్థానాలలోనే ఈ రెండు స్థానాలనూ కూడా పరిపెట్టవచ్చనీ ప్రతి పురపాలక సంఘంలోనూ అదనంగా రెండేసి స్థానాలను పెంచవలసినదిగానూ ప్రభుత్వానికి సూచించారు. (స్వ. వి.)

నరజీవుడు, తిరువూరు తపాలా ఉద్యోగులసంఘం

నూజివీడు, జూన్ 8: నూజివీడు, తిరువూరు తాలూకాలకు చెందిన తపాలా ఉద్యోగుల సంఘ వార్షికసభ శ్రీ గుడిపాటి గంగరాజు అధ్యక్షతన నిన్న జరిగింది. ఉద్యోగుల పదవీ నిబంధనలలో ఇటీవల జరిగిన మార్పులను శ్రీ ఎస్. ఎల్. వరసింహం వివరించారు. శ్రీ మహమ్మద్ మసాన్ స్వాగతం చెప్పారు. శ్రీ ధన్యంరాజు అప్పారావు ప్రసంగించారు.

శ్రీయుతులు బి. సంగరాజు, పి. ఎస్. మూర్తిగారలు సంఘానికి అధ్యక్షుడు కార్యదర్శులుగా ఎన్నికైనారు.

"మహారుద్రియం" నాటక రచయితకు సన్మానం

విజయవాడ, జూన్ 16: థియేటర్ సెంటర్ నిర్వహించిన నాటక రచన పోటీలో ప్రథమబహుమతి పొందిన "మహారుద్రియం" నాటకం వ్రాసిన శ్రీ కన్నపామికి పండితత్రి. ప. రామానుజస్వామి అధ్యక్షతన సన్మానం జరిగింది. శ్రీయుతులు తి. ప. గో. రామానుజాచార్యస్వామి, కె. వి. వి. రాఘవాచార్యులు, కె. కె. కోదండరామాచార్యులు గారలు ప్రసంగించారు. కన్నపామికి శ్రీ గొవ్వల కృష్ణమూర్తి గారు సన్మాన పత్రం సమర్పించారు. శ్రీ కన్నపామి సమాచితరీతిన కృతజ్ఞతలు చెప్పారు. శ్రీ సా. రా. గోపాలకృష్ణ వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాదు, జూన్ 25: (శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్ గంజ్, హైదరాబాదు.)

1 సన్నబియ్యం	రూ. 65/75
2 దొడ్డబియ్యం	58/60
3 అప్పుడు బుతబియ్యం	62-8/63
4 19 పంటగు బియ్యం	60/63
5 గొట్టిబియ్యం	
11 తేలు జొన్నలు	43.75/45.50
12 దపాతిజొన్నలు	36/37-8
13 పచ్చజొన్నలు	
14 పసుపు	88/89
15 కందులు	63-8/68
16 ఎర్రకందులు చిన్నవి	53/58
17 పెసలు	55/68
18 మినుములు	55/59
20 శనగలు	46.50/47.50
21 ఉలవలు	40
22 బెల్లము	55/68
23 మిర్చి	200/265
24 చింతపండు	120/166
25 ఉల్లిగడ్డ	15/20
26 గోధుమలు	80/82
27 ఎఱుగోధుమలు	65
28 మక్క గోధుమలు	
29 కుసుమలు	58/59
30 నువ్వులు	100/110
31 ఇలాతిపలుకు చిన్నది	68-8/69
32 ఇలాతిపలుకు పెద్దది	101/102
33 ఆముదాలు	65/66
34 పత్తిగింజలు	41/41-8
35 మూడు 12 శేర్లు	18-8/18-11
36 పెద్దకందిపప్పు	90/92
37 చిన్నకందిపప్పు	83
38 నిలవపప్పు	75/77
39 పెసరపప్పు	85/88
40 శనగపప్పు	56/57
41 పీరికశనగపప్పు	69/75
42 లంకపప్పు	66
43 పనియాలు	142.50/155.50
44 ఇలాతికాయ	

హైదరాబాదు వెండి బంగారు మార్కెట్

హైదరాబాదు, జూన్ 25: శ్రీ మద్రాల రాఘవులుగారి దంద్రయ్య, వెండి బంగారం వర్తకులు, సిద్దియాంబర్ బజారు, హైదరాబాదు. ఫోన్ నెంబరు 4890.

1. బంగారం	118-00
2. అశోక నిలువులు	118-50
3. వరసు	79-00
4. వెండి 100తులాలు	128-50
5. చిల్లర తులం	1-15-6

మద్రాసు వెండి బంగారం ధరలు

మద్రాసు, జూన్ 25:

పసరము (చిల్లరధర)	రు. 80-0-0
పెట్లా బంగారం తులం	120- 4-0
యాసా బంగారం	రు. 120-4-0
వెండిడిమ్మలు రెడీ(100తు)	199-0-0
వెండి చిల్లరధర (తులం)	2-0-6

ఆముదం

500 తిరుపత్తూరు	885

చక్కెర

(2 హం)

పాలిస్ 'ఎస్'	113/114
కలకత్తా	118.56

వేరుశనగ నూనె

(500 పౌనుల బారువ 1 కి)

గుడ్రాసు గిడ్డంగిసద్ధ చిల్లరగా

ఎక్స్ పెల్లరీ 8% యస్. యస్. ఎ. రెడీ రూ. 874

(బారువ 1 కి రూ 35 ఎక్స్ పెల్లా పన్ను అమ్మకాలపన్నుతో సహా)

వేరుశనగపప్పు

(561 పౌనుల బారువ 1-కి)

(ఎండకాలపు వేరుశనగపంటల)

సుపీరియల్	రు. 199
బోల్డు	రు. 194

కొబ్బరినూనె

(37½ పౌనుల డబ్బా 1-కి)

క్వీన్స్ యం. యస్.	రూ 40.00
ఆరో 5	రూ 38.75
రాజా	రూ 38.75

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, జూన్ 24:

అక్టోబరు వాయిదా సరలు ఈ వారి ఇలాగున్నవి:

ప్రారంభి సర	32.36
ముగింపు సర	32.38

హయ్యర్ సెకండరీ మల్టిపర్పస్ పరీక్ష

అక్టోబరు పరీక్షకు కొంతమందిపై నిషేధం

హైదరాబాదు, జూన్ 25: 1959 మార్చిలో జరిగిన హయ్యర్ సెకండరీ మల్టీపర్పస్ పరీక్షలలో అక్రమంగా ప్రవర్తించినందుకుగాను ఈ క్రింది నంబర్లుగల అభ్యర్థుల ఫలితాలను రద్దు చేసి వారిని సెప్టెంబరులో జరిగే పరీక్షలకు హాజరుకాకుండా నిషేధిస్తూ సెకండరీ విద్యాసంచాలకి కార్యదర్శి ఒక ప్రకటన చేశారు.

నిషేధించిన నంబర్లు:

155 టు 166 168 టు 172 175 టు 178 182 185 టు 192 199 200 205 206 208 210 218 221 283 టు 36 50 టు 52 55 56 98 టు 406 07 టు 10 12 టు 18 605.

దురాపూర్ ఉక్కు ప్రాజెక్టు డైరెక్టర్ రాజనామా

కలకత్తా, జూన్ 21 భారతఉక్కు పనుల నిర్మాణాలసంస్థ ప్రాంతీయ డైరెక్టర్ బ్రిగేడియర్ యం హెచ్. కౌన్సు, ఆగస్టు 10 వ తేదీనుంచి ఆపదవి నుంచి రాజీనామా చేస్తారని, బ్రిటిష్ సమాచారశాఖ నేడొక ప్రకటనచేసింది ఈ బ్రిటిష్ సంస్థ భారతప్రభుత్వ సహకారాలతో గుర్గాపూర్ వద్దయూనాన ఉక్కు కర్మాగారాన్ని నిర్మిస్తున్నది. ఈఉక్కు ప్రాజెక్టును ప్రారంభించినప్పటినుంచి, బ్రిగేడియర్ కౌన్సు, యీసంస్థలో పని చేస్తున్నారు పరిపాలనలో, దుర్గాపూర్ ఉక్కు ప్రాజెక్టు జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న శ్రీ డి కె సేన్ నియమితులౌతారని యీప్రకటన పేర్కొన్నది

పారిశ్రామిక పెట్టుబడి సంస్థకు అమెంకౌన్సు

బొంబాయి, జూన్ 22 భారత పారిశ్రామిక ఋణ, పెట్టుబడి సంస్థకు ప్రపంచబ్యాంకు ఇచ్చే ఒకకోటి డాలర్ల ఋణానికి సంబంధించి మూలంగా ఒక అంగీకారానికివచ్చారనీ, ఇక వివరాలుమాత్రం తేలవలసి ఉన్నదనీ ఈ సంస్థ అధ్యక్షుడు శ్రీ జి. యల్ మెహతా తెలిపారు

టూరిస్టు క్యారేజి ఎమాట్ మెంటు

నెం T 469/11/14/59dated4-5-59

సంపూర్ణ ఉత్తరప్రదేశ్ యాత్రకు 13-7-59 తేదీన తిరుపతినుండి టూరిస్టు క్యారేజిలో యాత్ర ప్రారంభించబడును. వివరములకు - K సూర్యనారాయణ చౌదరి, సీతారాం యాత్రా స్పెషల్ సర్వీస్, తిరుపతి, చిత్తూరుజిల్లా

శ్రీ లీలామహల్ - విజయవాడ

ప్రతిదినము సా॥ 6, రాత్రి 9-45నిముషాలకు రాబోవు ఆదివారం ఉ॥ 9 గం॥ నుండి

గొప్ప 100 కలోజు

కడపటి కొద్దిదినములే!

తేజే చూడండి బదలవద్దు

ఏపిల్ బి డెమిల్లి నిర్మించిన

ది టెన్ కమాండ్‌మెంట్స్

విస్టావిజన్ మరియు టెక్నికలర్లలో పారమౌంటు చిత్రం

ఓడియన్ - మద్రాసు

నేడు మేము సంతోషముతో మా 7 వ వార్షికోత్సవం జరుపుకొంటూ చలనచిత్రప్రేక్షకులు మాపైచూపిన ఆదరణకు కృతజ్ఞత తెలుపుచూ, రాబోవు వారములలోకూడా ప్రపంచ ప్రఖ్యాతి నొందిన చిత్రములనే ప్రదర్శింపనున్నామని హామీ యిస్తున్నాము.

ప్రతిదినము సా॥ 5, రాత్రి 9-15 లకు & రాబోవు ఆదివారం ఉ॥ 10 గం॥ కు ఒక వారం మాత్రమే పాడింపబడినది. గతవారము చిత్రమును చూడలేక నిరాశ చెందిన అందరాది ప్రేక్షకుల కోరికపై మరొకవారం ప్రదర్శిస్తున్నాము.

సిసిల్. బి. డెమిల్లీస్

'ది టెన్ కమాండ్‌మెంట్స్'

విస్టావిజన్ & టెక్నికలర్లలో పారమౌంట్ చిత్రము.

రాబోవు చిత్రం:

దేవి కే

ఇటీవల పటించిన హాస్యరస చిత్రము

విరా & ది కర్నల్

టెండరు నోటీసు

బాపట్ల తాలూకా, యింకొల్లు పంచాయతీవారికి యీక్రింద సుదహరించిన పంచాయతీకి కొలపిన కిరసనాయిలు మరియు పనులకు సీలు చేసిన టెండర్లు 6-7-59 తేదీ సాయంత్రము 4 గంటలవరకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే వేలు పేరుగా తీసికొనబడును. ఆ దినమే సాయంత్రము 4-30 గం॥లకు పరుగు పంచాయితీ ఆఫీసులో టెండరు తెరువబడును. యితర వివరములు ఆఫీసు పనివేళలలో తెలిసికొనవచ్చును.

పని పేరు	యార్నెస్ట్ మీటు	డిపాజిట్
1. 1959 60 సంవత్సరమ

ఆంధ్రప్రదేశ్ అంతరంగిక శాఖామంత్రి శ్రీ మందుముల నరసింగరావు శ్రీ శైలభక్తబృందం గత ఆదివారం ఆంధ్రరాజధాని కిర్లాపా వైశ్యనివాసంలో ఏర్పాటుచేసిన బహిరంగసభలో ప్రసంగిస్తున్న దృశ్యం. సభకు కొల్లంకొండ స్వాములవారు శ్రీ రామానంద సరస్వతీస్వామి ఉన్నారు. సభలో శ్రీ రాజా పన్నాలాల్ పిట్టి శ్రీ దండు పెంటయ్య, సేవాదాయశాఖ కమిషనరు శ్రీ పైడి లక్ష్మయ్య ప్రభృతులు పాల్గొన్నారు.

శిక్షణ యివ్వబడును

హాస్టల్ (అండ్) రైల్వే; టెలిగ్రాఫిస్టులనను, సిగ్నలర్సునను, అసిస్టెంటు స్టేషను మాస్టర్లనను, వైర్ లెస్ ఆపరేటర్లనను, టెలిఫోన్ ఆపరేటర్లనను S.S.L.C. బ్యాచ్ (లేక) ఫెయిల్ విద్యార్థి, విద్యార్థినులు కావలయును. Prospectus కు 3రా N.P. పంపవలెను. Principal, Andhra Telegraph & Wireless, Training College

H. O. Pothurivar Thota Guntur-1. | B. O. Nazerpet, Tenali.

టెండరు నోటీసు

నాగార్జునసాగర్ డాం

నాగార్జునసాగర్ డాం వద్ద నడుపబడు హాస్టల్ కు కేటరింగు సర్వీసు చేయగోరు వారినుండి టెండర్లు దాఖలు చేసికొనుటకు నిర్ణయించిన ఆఖరు తేది 29-6-59 వరకు పొడిగింపబడినది. టెండరు ఫారములు 25-6-59 లేక తరువాత తీసికొనవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు
ఇన్ స్పెక్షన్ & కంట్రోల్ డివిజన్ II

SERVICE STATION equipment



హీరా ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
53, క్వీన్స్ రోడ్, బొంబాయి-2
ఫోన్ : 24060 తంతి : TAHIRA

'ఈసారి జినీవాలో చర్చలు అధినేతలసభకు దారితీయవచ్చు'

బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ ఆశాభావం

లండన్, జూన్ 23: జినీవాలో జూలై 13న మళ్ళీ ప్రారంభం కానున్న విదేశాంగ మంత్రుల సమావేశం, ప్రభుత్వాధినేతల సమావేశానికి దారి తీయగలదనే ఆశిస్తున్నానని, కామన్సు సభలో ఒక ప్రశ్నకు సమాధానంయిస్తూ బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ నేడు తెలియజేశారు. 'జినీవా సమావేశంలో సంభాషించిన యిటీవలి పరిణామం నాదృష్ట్యా, త్వరలో అధినాయక సమావేశం జరగాలని ప్రధాన మంత్రి యిప్పుడిక ప్రతిపాదిస్తారా?' అని లేబర్ సభ్యుడు శ్రీ జేనిస్ జాలీ ప్రశ్నించారు.

ఇంకో లేబర్ సభ్యుడు శ్రీ స్టీఫెన్ స్వింగ్లర్ కూడా యిదే విధంగా అడిగారు.

ఈ ప్రశ్నలకు శ్రీ మాక్మిలన్ సమాధానంయిస్తూ, జూలై 13న పునః ప్రారంభం అవుతున్న విదేశాంగ మంత్రుల సమావేశం, ప్రభుత్వాధినేతల సమావేశానికి దారి తీస్తుందనే ఆశిస్తున్నానన్నారు.

మంత్రివర్గానికి లాయిడ్ నివేదన

ప్రాచ్య, ప్రతీచీ విదేశాంగ మంత్రుల సమావేశం వాయిదా పడ్డ విషయాన్ని గురించి, మళ్ళీ జూలై 13న పునఃప్రారంభం కావటానికి అవకాశాలనుగురించి బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ మంత్రి వర్గానికి చేసిన నివేదించారు.

జినీవా సమావేశం మళ్ళీ ప్రారంభ మయ్యేలోగా, పాశ్చాత్య అధినేతల చర్చలు జరగటానికి యిక్కడి అంతా సుముఖంగా లేనట్లు బ్రిటిష్ వర్గాల ద్వారా తెలుస్తున్నది,

అయితే మామూలుగా రాయబారుల ద్వారా యీ విషయమైన సంప్రదింపులు జరుగవచ్చునని భావిస్తున్నారు.

మేజర్ ఎల్. కె. దేశపాండే మృతి

గాజాలో భారత సైనిక అధికారి

కైరో, జూన్ 22: గాజాలోని సమితి ప్రత్యేకదళంలో భారత సైన్యానికి చెందిన మేజర్ ఎల్. కె. దేశపాండే నిన్న గాజాపట్టి మ్యూరా సముద్రంలో స్నానంచేస్తూ ప్రమాదవశాత్తు, నీటిలో మునిగి మరణించారు.

మేజర్ దేశపాండే ఈతకొడుతూండగా ప్రమాదం సంభవించింది. వెంటనే రక్షకదళాలు ఆయనను నీటిలోంచి బయటకు తెచ్చి, సమీపంలోని ఆస్పత్రిలో చేర్చారు. చేర్చిన 10 గంటలకు ఆయన మరణించారు.

మేజర్ దేశపాండే శవాన్ని గత రాత్రి విమానంలో భారతదేశానికి పంపారు. గాజా విమానాశ్రయంలో ఆయన స్మృతికి గౌరవ సూచకంగా మైనికులు వీడ్కోలు ప్రదర్శించారు. సమితిదళం కమాండర్ మేజర్ జనరల్ ఇ. ఎల్. బర్న్స్, గాజా డిప్యూటీ గవర్నరు జనరల్ ప్రతినిధి, భారత సైనికాధికారులు అక్కడ కనబడ్డారు.

మలయాలో ముస్లిం రాజ్యస్థాపన కృషి

కౌలాలంపూర్, జూన్ 21: మలయాలో మహమ్మదీయ రాజ్య స్థాపనకు కృషిచేస్తున్న పాన్ మలయన్ ఇస్లామిక్ పార్టీకి, పైగను రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించింది. మలయా ముస్లింలు ప్రబలంగా వున్న యీరాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయటానికి యీ పార్టీకి యిప్పుడు అర్హత లభించింది.

ఈ సంవత్సరం మలయా సమాఖ్యలో జరిగిన ఎన్నికల్లో ముస్లిం పార్టీ కి ప్రప్రథమంగా లభించిన విజయం యిదే. అధికారంలోఉన్న అలయన్సుపార్టీ ఓడిపోవటంగూడా యిదే ప్రథమం. ఇంకో ఎనిమిది రాష్ట్రాల్లో యీ అలయన్సు పక్షం విజయం సాధించింది.

ఎక్కడో ఒకచోట విఫలమైందని సహకార సేద్యాన్ని విరమించలేం

లోపాలు సవరించి జయప్రదం చేయాలని శ్రీమతి గాంధి సూచన

గాంధీగ్రామ్, జూన్ 22: శాంతియుతమైన ప్రజాస్వామ్య మార్గాల ద్వారా సామ్యవాద సమాజాన్ని సాధించటంలో ప్రజలు విచ్చికంగాను, ఉత్సాహంగాను ముందుకువచ్చి సహకరించటానికి, సుశిక్షితులైన కార్యకర్తలు ఎంతో అవసరమని కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ చెప్పారు.

అరువారాల శిక్షణకు యిక్కడికి వచ్చిన కార్యకర్తలు, పరస్పరం ఒకరి అభిప్రాయాలను మరొకరు తెలుసుకుంటూ, తమతమ ప్రాంతాల్లోని సమస్యలను పరిష్కరించేందుకు కావలసిన విజ్ఞానాన్ని ఆర్జిస్తారని ఆశిస్తున్నట్లు, అఖిలభారత కాంగ్రెస్ సహకార శిక్షణశిబిరానికి నేటి సాయంత్రం యిక్కడ ప్రారంభోత్సవం జరుగుతూ శ్రీమతి ఇందిరాగాంధీ తెలియజేశారు.

ఈ శిక్షణముగిసినమీదట, కాంగ్రెస్ కార్యకర్తలు తమ తమ ప్రాంతాలకు వెళ్ళి, జాతీయ పునర్నిర్మాణంలోను, సామ్యవాద సమాజాన్ని సాధించటంలోను, తమపాత్రను ఏవిధంగా నిర్వహించవలసిందీ, ప్రభుత్వభూమిక ఎట్టిదైనదీ, ప్రజలకు వివరించాలి.

సహకార సేద్యం

కొన్ని కొన్ని చోట్ల సహకార సేద్యము విఫలమైందని పత్రికల్లో వ్రాస్తున్నారని చెప్పి, యీపద్ధతిని విడనాడరాదు. ప్రపంచంలోని చాలాదేశాల్లో ప్రజాస్వామ్యం గూడా విఫలమైనట్లు వార్తలు వస్తున్నాయి. అంతమాత్రంచేత మనమిప్పుడు అనుసరిస్తున్న ప్రజాస్వామ్య ఆశయాలను ఆచరణలోను వదులుకోవలసినదేనా? అని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రశ్నించారు. 'అధికోత్పత్తిని సాధించేందుకు సహకారసేద్యం ఉత్తమమార్గమని మనము విశ్వసిస్తున్నాము. కొన్నిచోట్ల అది విఫలమైతే, అందులోని లోపాలు ఏమిటో, అది ఎందుకు విఫలమైందో, దానిని సరిచేసి జయప్రదం చేయటానికి ఏమిచేయాలో మనము పరిశీలించాలి.'

"కాంగ్రెస్ పార్టీలో అభినివేశం ఉన్నవారికోసం, ఎప్పటికప్పుడు కొత్త సమాచారాన్ని అందించటానికి వీలుగా ఒకచోట ఒక శాశ్వత శిక్షణకేంద్రాన్ని నెలకొల్పాలని అఖిలభారత కాంగ్రెస్ ఉద్దేశిస్తున్నది"అని కాంగ్రెస్ అధ్యక్షురాలు చెప్పారు.

గాంధీగ్రామ్ డైరెక్టరు శ్రీ జి. రామచంద్రన్, శిక్షణకువచ్చిన కార్యకర్తలకు ఇంకా ఇతర అతిథులకు స్వాగతం చెప్పారు.

లోగడ వింధ్యప్రదేశ్ లెఫ్టినెంట్ గవర్నర్ గా ఉన్న శ్రీ కె. సంతానం యీ శిక్షణ శిబిరానికి డైరెక్టరుగా ఉంటారు

తమిళనాడు కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రాజారత్నంనాయుడు కూడా ప్రసంగించారు.

అఫ్రికన్ మహిళలపై బాష్పవాయువు

బస్సుల బహిష్కరణ: పోలీసుల ప్రయోగాలు

డర్బన్, జూన్ 22: క్వామాషూ పట్టణ సేతు ప్రదర్శనలు జరిపిన ఆఫ్రికన్ మహిళలపై పోలీసులు బాష్పవాయువు బాంబులను ప్రయోగించారు. ఇదే విధంగా, క్లిర్మాంట్ వద్ద 10 చేల మంది ఆఫ్రికన్లు, బస్సులను బహిష్కరిస్తూ ఉద్యమం లేవదీశారు.

క్రింటటివారం జరిగిన అల్లర్లకు, యీ సంఘటనలకు సాపత్యంలేదు.

క్లిర్మాంట్ లోని ఖాళీజాగాలో బస్సుడిపోను నెలకొల్పవలసిన పురపాలక సంఘం ప్రతిపాదనకు నిరసనగా, యీ బస్సు బహిష్కరణ ఉద్యమం ప్రారంభమైంది.

పురపాలక సంఘం బస్సులను ఎవరైనా ఉపయోగిస్తే, తిరువాతి పసారుయించవలసిఉంటుందని, దాదాపు 400 మంది ఆఫ్రికన్ మహిళలు, బస్సుల్లో ఎక్కేవారిని హెచ్చరించారు. వీరు ఘాతుకంగా ప్రవర్తించినప్పటికి, నాగందరగోళం చేస్తున్నందువల్ల అక్కడికి పోలీసులను పిలిపించవలసివచ్చింది.

చాలామంది పనివారు పక్కనే ఉన్న పైన్‌టౌన్ అనే తెల్లవారి గ్రామానికివెళ్ళి రైళ్లలోను, యింకొ భారతీయులు నడుపుతున్న బస్సులలోను, టాక్సీలలోను వెళ్లారు.

కొత్తగా నిర్మించిన క్వామాషూ పట్నంలో నీటిమీటరు పెట్టేనంగుకు నిరసన తెలుపుతూ రెండువందలమంది ఆఫ్రికన్ మహిళలు ప్రదర్శనలు జరిపారు. బాష్పవాయువును ప్రయోగించటంతోనే వీరంతా చెదిరిపోయారు.

సింధునది ప్రాజెక్టుకు సహాయం

న్యూజిలాండ్ యోచన

వెల్లింగ్టన్, జూన్ 22. సింధూనదీ జలాలు, దాని ఉపనదులనుంచి భారతీ, పాకిస్తాన్ రైతులకు నీరు సరఫరాచేసే ఒక ప్రాజెక్టు అమలుకు సహాయంచేసే విషయాన్ని పరిశీలిస్తున్నామని న్యూజిలాండ్ ప్రధానమంత్రి శ్రీ దాల్టర్ నాష్ ఈవేళ తెల్పారు.

ఈ ప్రాజెక్టు అమలుకు సహాయం చేయడానికి బ్రిటన్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా దేశాలు ఇదివరకే అంగీకరించాయి. దీని నిర్మాణానికి 100 కోట్ల డాలర్లు కావలసిఉంటుందని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ యూజీన్ బ్లాక్ గతివారంలో అంచనా వేశారు.

జినీవా, జూన్ 23: హంగేరి ప్రతినిధులు బహిష్కరిస్తూ అంతర్జాతీయ కార్మిక సమావేశం నేడు ఒకతీర్మానం ఆమోదించినది. ఈ తీర్మానాన్ని అధిక్షేపిస్తూ యుగోస్లావియా మినహాగా తతిమ్మా అన్నికమ్యూనిస్టు దేశాల ప్రతినిధులు సమావేశంనుంచి నిష్క్రమించారు.

జనరల్ డిగాల్ బ్రిటన్ పర్యటన

మాస్కోనుంచి లేఖ

పారిస్, జూన్ 22: అధ్యక్షుడు చార్లెస్ డిగాల్, బ్రిటన్ సందర్శించవచ్చునని, అభిజ్ఞవర్గాల ద్వారా రాత్రి యిక్కడ తెలియవచ్చింది.

బ్రిటిష్ రాయబారి సర్ గ్లాడ్విన్ జెబ్, జనరల్ డిగాల్‌కు స్వయంగా అందజేసిన లేఖలో, బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్, పైవిధంగా మాచించి ఉన్నట్లు తెలుస్తున్నది.

ఈ లేఖలోని సంగతులు ఎవరికో తమకు తెలియదని అధికారవర్గాలవారు అంటున్నారు. అది రాజకీయమైనది కాదనీ, స్వంతవిషయాలకు సంబంధించినదనీ మాత్రం వీరు చెప్తున్నారు. బహుశా బ్రిటన్ సందర్శించవలసిందిగా ఎలిజబెత్ రాణినుంచి ఆహ్వానంవచ్చినట్లు అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

వడ్లూ, బియ్యంపై లెవీ, ధరల కంట్రోలూ రద్దు

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ నిర్ణయం

కలకత్తా, జూన్ 22: పశ్చిమ బెంగాలులో వడ్లూ, బియ్యం విషయంలో అమలులోవున్న లెవీ, ధరల కంట్రోలు ఉపసంహరించుటకు ప్రస్తుతానికి రద్దుచేయ నిశ్చయించినట్లు ముఖ్యమంత్రి డాక్టరు బి. సి. రాయ్ ఇవ్వాళ వెల్లడించారు. కేంద్రప్రభుత్వంతో సంప్రదించే ఈ నిర్ణయానికి వచ్చామని కూడా ఆయన అన్నారు.

వడ్లూ, బియ్యం బజారులో విరివిగా దొరకటానికి ఇందువల్ల వీలు కలగగలదని భావిస్తున్నామని ముఖ్యమంత్రి పత్రికల వారితో గోష్ఠిలో అన్నారు.

వ్యాపారాయాలవారి సొంత ప్రయోజనం లేమని మాపులనుకుంటూ చేపుంటాగానీ వారికి కొంతవిముక్తి, కొంతిగోధుమలు సరఫరా చేయబడతాయనీకూడా ఆయన తెలిపారు.

విపరీత వర్షాభావంవల్ల ఈ యేడాది ధాన్యం ఉత్పత్తి పెరగలేదనీ, కాబట్టి ఆహార సమస్యను పరిష్కరించటానికి నిర్బంధ ధాన్యసేకరణా, లేవనింగూ తప్ప మార్గాంతరం లేదనీ డాక్టర్ రాయ్ అన్నారు.

ప్రభుత్వం అనుసరిస్తున్న ఆహార విధానానికి వ్యతిరేకంగా ప్రతికూల పక్షాలు ప్రారంభించిన ఉద్యమంగురించి మాట్లాడుతూ, ఆ ఉద్యమంవల్ల ఆహార సమస్య పరిష్కారంకాదని ముఖ్యమంత్రి అన్నారు. పరిస్థితిని మెరుగొన్పలేకపోగా మరింత అధ్వాన్నం చేసేపని ఏదీ చేయవద్దని ఆయన ప్రతికూల పక్షాలకు విజ్ఞప్తి చేశారు.

ఫ్రాన్సులో అమెరికా ఆటంబాంబులు

పేషింగ్‌లో చర్చలు

వాషింగ్టన్, జూన్ 22: తమ గడ్డమీద, అమెరికా ఆటంబాంబులను కుప్పలుగా పేర్చివస్తూన్నారు, అంగులోని మర్మం ఏమిటో తెలుసుకోవాలని ఫ్రాన్సు కుతూహలంగా ఉండటం సహజమేనని ఫ్రెంచి రాయబారి యం. హెర్వ్ అల్ ఫాండ్ చెప్పారు.

అమెరికా విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ డెర్లస్ నేటి మధ్యాహ్నం మాచి నప్పుడు యీ విషయం చెప్పి ఉన్నానని విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ అల్ ఫాండ్ తెలిపారు.

కేవలం అమెరికా అజమాయిషీలో ఫ్రాన్సులో ఆటంబాంబులను పేర్చటంలో ఫ్రాన్సు అభ్యంతరాలను గురించి నీగుబీయులు చర్చించుకున్నారు.

ఇరాక్ సైన్యంలోని ప్రముఖ కమ్యూనిస్టు అరెస్టు

కైరో, జూన్ 22: ఇరాక్ సైన్యంలోని ప్రముఖ కమ్యూనిస్టు కర్నల్ తాహా అల్ షేక్ అహ్మద్‌ను గృహం నుండి కదలరాదని ఇరాక్ ప్రధాని జనరల్ కరీం కాశిం ఉత్తర్వు జారీచేసినట్లు కైరోపత్రిక అల్ అహ్రామ్ నేడు వెల్లడించింది.

ఆగ్నేయ ఆసియాలో మీ సరుకులు వెంటనే అమ్ముడుపోతవి

ఇప్పుడే దిగుమతి చేయండి

ఆగ్నేయ ఆసియా దేశాలకు ఏ సరుకులు అవసరమో - అనే సరుకులు అనగా - ఆహార, వస్త్రాలు, రేయాన్లు, రేనీలగుడ్డలు, దేశీ వస్తువులు, సైకిళ్లు, బట్టుమెషీన్లు. ఇంకా తయారయ్యే అనేక ఇతర సరుకులు మొదలైనవి ఇండియాలో ఉత్పత్తి అవుతాయి. ఇప్పుడు మీరు వాటిని ఎగుమతిచేస్తే బాగు కొంటాడు.

గొప్ప అవకాశములలో అతి ప్రాముఖ్యమైన ఈ మార్కెటు గురించి, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్ వారు ప్రత్యేక పరిశీలన జరిపారు. అంతర్జాతీయాలలో అనేకరోజుల ఉన్నమా బ్రాంచీలు, ఏజెంట్లు, కరెస్పాండెంట్లు, అప్పటికప్పుడు మీకు సంతోషాన్నిచ్చి సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నారు.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్, మదరాసు

బ్రాంచీలు: అహమ్మదాబాదు, బొంబాయి, కలకత్తా, కటక్, హైదరాబాదు మదరాసు, న్యూఢిల్లీ, ఇంకనూ దక్షిణ ఇండియా అంతటా.

ఓవర్‌సీస్ బ్రాంచీలు: బ్యాంకాక్, కొలంబో, హాంగ్‌కాంగ్, ఇపోహ్, కౌలాలంపూర్, మలాక్కా, పినాంగ్, రంగూన్, సింగపూర్.

ప్రపంచమంతటా ఏజెంట్లు, కరస్పాండెంట్లు కలరు

ఎం. పిటి. ముత్తయ్య చైర్మన్ | ఎ. ఎ. దొరైకన్ను జనరల్ మేనేజరు

108 440

ఆర్యన్

మీపళ్లకు తగిన ఆకారములోఉన్నది

మీ పళ్ల రకానికి సరియైన ఆకారము గల ఒక ఆర్యన్ బ్రష్‌కి యిస్తే అది అన్ని పళ్లనూ అన్ని వైపులా పూర్తిగా శుభ్రపరచ గ్రేందని మీరు ధైర్యముగా ఉండవచ్చును

స్టాండర్డ్ మరియు పిల్లల సైజులలో దొరకుతోంది. డీలక్స్ రకములని కూడ ప్లాస్టిక్ పెట్టెలలో లభిస్తున్నాయి.

చాలా బాగా శుభ్రపరుస్తుంది, చాలా కాలము మన్నుతుంది.

సబ్బు నురుగు బాగా పట్టాలంటే — ఎల్లప్పుడూ ఆర్యన్ షేవింగ్ బ్రష్‌నే వాడండి



అందరి ఆనందానికి

విశ్రాంతి తీసికొనదలచేవారు కోరుకునే సర్వసౌకర్యాలూ కాశ్మీరు లోయలో లభిస్తాయి. ఆట, ఆనందం—పర్వతారోహణ వినోదం. మంచుగుట్టలలో కాలక్షేపం, అతి వేగంగా పారే ప్రవాహాలలో చేపలు పట్టడం. గోల్ఫు, టెన్నిస్ ఆటలు, మిలమిలా మెరసిపోయే పచ్చికలు, మధురమైన ఫలాలు, మనోహరమైన సరస్సులు, గృహనౌకలు —అన్నీ మిమ్మల్ని రంజింపజేస్తాయి.

మీరు గడపిన ప్రతి నిమిషమూ ఆనందకరంగా ఉంటుంది.

కాశ్మీర్

ఆసియా ఖండానికి ఆటస్థలం

వివరాలకు మీకు దగ్గరలోని టూరిస్టు బ్యూరోయానికి గాని, క్రింది వారికిగాని వ్రాయండి:

డైరెక్టర్ ఆఫ్ టూరిజమ్, జమ్మూ & కాశ్మీర ప్రభుత్వం. శ్రీనగర్

59137



జ్వరమును తగ్గించి, మిమ్ములను యుద్ధానికి దెచ్చును

మలేరియా మిక్స్చర్ వేగముగా జ్వరమును తగ్గించి, మలేరియాగాని, ఇన్ఫ్లూయంజా లేక పాడుపడ్డ చలిజ్వరముంను నివారించును. తోలిట్టి, ఆటలు లేక గొంతువాపిన వాపువల్ల మీరు అస్వస్థతగా మన్నప్పుడు, వ్యాధిని కనిపెట్టి వరకూ వేచియుండక, మలేరియా మిక్స్చర్‌ను వేసుకుని, వ్యాధి మరిచి చిక్కుపాటుగాకుండా జాగ్రత్తపడండి

జండూ మలేరియా మిక్స్చర్

జండూ ఫార్మసుటికల్ వర్క్స్ లిమిటెడ్
గోకలె రోడ్ వెస్ట్, బొంబాయి-28

Graphic-Z49

స్టాకిస్టులు మెసర్సు జామోదరం & కంపెనీ, 118, నయనప్ప నాయకన్ వీధి, మద్రాసు-3.

వ్యాపార వివరములకు:
విఎపెక్స్ (ఏజన్సీస్)
168 గ్రాండ్ వే మద్రాసు | 117, ఎం. కనాట్ సర్కస్ న్యూఢిల్లీ. | 408-9 వండర్ హౌస్ బొంబాయి. | 18-బి. డ్రాబోర్న్ రోడ్ కలకత్తా.

గంటల పంచాంగం

వికారినామ సం॥ జ్యేష్ఠ బ॥ షష్ఠి 1959 సం॥ జూన్ 26 శుక్రవారం
తు॥ షష్ఠి 14-11 తదనంతరం 9-5 వర్జ్యం 15-50 ల 17-31 కు.
బ॥ సప్తమి జూన్ 27 శనివారం
తి॥ సప్తమి 15-0 పూ॥ భా॥ 10-25 వర్జ్యం 20-51 ల 22-35 కు.

ఆంధ్రపత్రిక
ఒకరోజుకి మొదలిందికి
దళదళ తుత్రియము తన మనంబున కగు దా
నాదులకు నవి నీయకునికి
వరాయణము పరమధర: పథముల కెల్లన్
(మహాభారతము)

వికారినామ సం॥ జ్యేష్ఠ బ॥ షష్ఠి
శుక్రవారం

చేనేత వస్త్రోత్పత్తి

కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఈ మధ్య బొంబాయిలో జరిగిన అఖిల భారత చేనేత బోర్డు వార్షిక సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం చేనేత వస్త్రాల విక్రయంమీద ఇస్తున్న రూపాయికి అరు నయాపైసల ముదరాను ఇకమీద నాలుగు నయాపైసలకు తగ్గించాలని భారతప్రభుత్వం నిర్ణయించినట్లు తెలియజేశారు. ఇప్పుడు టోకు వ్యాపారం మీద ఇస్తున్న ముదరా కూడా ఆరు నయాపైసల నుంచి మూడు పైసలకు తగ్గుతుందన్నారు. అసలు ప్రత్యేక ముదరా ఇవ్వడమన్నది సంవత్సరం మొత్తంమీద రెండే రెండు వారాలలో అమలు జరుగుతుందని కూడా కేంద్ర మంత్రి ప్రకటించారు. రిబేట్ పద్ధతి రాష్ట్రాని కొక రకంగా వున్నందువల్ల దాన్ని మార్చుచేసి అన్ని రాష్ట్రాలకూ ఒకే పద్ధతి అమలు జరపదలచడమే ఇందులో ఉద్దేశమట. కొన్ని సన్నరకాలమిల్లుగుడ్డలపై ప్రత్యేక సెస్సు విధించి, రిబేట్ పద్ధతులను ప్రవేశపెట్టే కేంద్రప్రభుత్వం చేనేత పరిశ్రమ పరిస్థితులను చక్కబరచడానికి ప్రయత్నిస్తున్నమాట వాస్తవం. అయినప్పటికీ పరిశ్రమ అభివృద్ధికి అవసరమైనంతగా సహాయం లభ్యం కావడంలేదు. అందుచేత పరిశ్రమ, దానిలో పనిచేసే కోట్లాది శ్రామికులు ఆర్థికంగా అనేక అడిదుడుకులు ఎదుర్కొనక తప్పడంలేదు. మార్కెట్‌లో వస్త్రం నిలవలు విపరీతంగానే వుంటున్న వి. చేనేతవస్త్ర విక్రయాన్ని అన్ని విధాలా ఇంకా ఎక్కువగా ప్రోత్సహించవలసిన అగత్యం వున్న ఈ సమయంలో రిబేట్ తగ్గింపు నిలవల విడుదలకు ఎంత వరకు సహాయపడుతుందో చెప్పలేము. ఇప్పటిరిబేట్ పద్ధతి చేనేత వస్త్ర విని యోగదారుకు ప్రోత్సాహకరంగా వున్నదనడంలో సందేహంలేదు.

కేంద్రవాణిజ్య మంత్రి చెప్పినట్లు ఏ పరిశ్రమా చిరకాలం కేవలం ప్రభుత్వ సహాయం మీదే ఆధారపడి నడవకూడదన్నది సూత్రప్రాయంగా మంచిదే. అయితే, ఏపరిశ్రమ అయినా తన కాళ్ళమీద తాను నిలవగలిగిన పరిస్థితి ఏర్పడే వరకూ ప్రభుత్వ సహాయం మీద ఆధారపడక తప్పదు. దాదాపు 70 లక్షల మగ్గాలు, రెండుకోట్ల మంది శ్రామికులు వున్న ఈ చేనేత పరిశ్రమ దేశం మొత్తం మీద వ్యవసాయ పరిశ్రమ అంత ప్రాధాన్యం వహిస్తున్నది. దీన్ని పరిరక్షించవలసిన గురుతరమైన బాధ్యత ప్రభుత్వానిదే అయివున్నది. చేనేత మగ్గాలమీద కనీసం 222 కోట్ల గజాల వస్త్రమైనా ఉత్పత్తి అయితీరాలని లక్ష్య నిర్వచనం చేస్తే, ప్రస్తుతం 186 కోట్ల గజాల కంటే ఎక్కువ ఉత్పత్తి కావడంలేదు. ఇందుకు మగ్గాలకు అవసరమైన మిల్లు నూలు, అద్దకపు రంగులు ధారాళంగా సరసమైన ధరకు ప్రభుత్వం అందించలేక పోవడమే కారణం.

చేనేత వస్త్రాల ఎగుమతి అవకాశాలు పరిశీలించడానికి విదేశాలకు ప్రత్యేక ప్రతినిధి వర్గాన్ని పంపదలచినట్లు, ఆ ప్రతినిధివర్గం కృషి ఫలిస్తుందనే తాము ఆశిస్తున్నట్లు శ్రీ లాల్ బహదూర్ ప్రకటించారు. చైనా, జపాన్, పాకిస్తాన్, హాంకాంగ్ మొదలైన దేశాల పోటీ వస్త్ర ఎగుమతి వ్యాపారంలో ఈనాడుమనకు చాలాఎక్కువగా వున్నది; ఇదివరలో సాగినంత లాభసాటిగా ఇప్పుడు ఎగుమతి వ్యాపారం సాగడంలేదు. అయినప్పుడు చేనేత వస్త్రం ఎగుమతుల అభివృద్ధికి అవకాశం ఏ పాటి వుంటుందో చెప్పలేము. మిల్లు పరిశ్రమపోటీకి ఈ పరిశ్రమ తట్టుకునేట్లు చేయడమొక్కటే దీని పురోభివృద్ధికి మార్గం. కొన్ని రకాల వస్త్రోత్పత్తిని - కనీసం చీరెలు, ధోవతులు - దీనికి కేటాయించడం అవసరం. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విధానాన్ని ఆమోదించినా, కేంద్రప్రభుత్వం సుముఖంగా లేక పోవడం విచారకరమైన విషయం.

ప్రధాని నెహ్రూ సూచనలు:

అంగీకరించినట్లు శ్రీ సంజూద్రిపాద్

తిరువేంద్రం, జూన్ 24 :- విద్యాచట్టం, పోలీసుకాల్పులపై న్యాయవిచారణ, ప్రభుత్వంపై ప్రతిపక్షాల ఆరోపణలకు సంబంధించి ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ కొన్ని సూచనలు చేశారనీ, వాటిని తాముస్థూలంగా ఆమోదించామనీ నేటిరాత్రి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ కేరళ ముఖ్యమంత్రి శ్రీ సంబూద్రిపాద్ తెలిపారు.

విద్యాచట్టాన్ని సవరించడానికీ, పోలీసుకాల్పులపై న్యాయ విచారణ జరపడానికీ, ప్రతిపక్షాల ఆరోపణలపై సంప్రదింపులు జరపడానికీ రాష్ట్ర ప్రభుత్వం సమ్మతించినట్లు అధికార వర్గాలద్వారా తెలుస్తోంది.

ప్రధానమంత్రి రాక ఎంతో సహాయకారి అయింది. ఇక్కడకు వచ్చి ఉద్రిక్తపరిస్థితిని నివారించడానికి తీసుకోవలసిన చర్యలు తీసికోవడంలో సహాయపడినందుకు శ్రీ నెహ్రూకు కృతజ్ఞులం" అన్నారు శ్రీ సంబూద్రిపాద్.

ప్రధానితో తాము జరిపిన సంప్రదింపులను ప్రస్తావించి, శ్రీ నెహ్రూ కొన్ని సూచనలు చేశారనీ, వాటినితాము పరిశీలించి, స్థూలంగా అంగీకరించామనీ ముఖ్యమంత్రి చెప్పడంచేశారు. ఆయన చేసిన సూచనను అనుసరించడంవల్ల మిందట ఉద్రిక్తపరిస్థితి నివారణకు, అనంతరం అసలు సమస్యపరిష్కారానికి వివిధ వర్గాలతోను తాము చర్చలు జరపగలమనే ఆశిస్తున్నామని శ్రీ సంబూద్రిపాద్ చెప్పారు.

మరోప్రశ్నకు సమాధానం ఇస్తూ, ప్రధానమంత్రి ముఖ్యంగా విద్యాచట్టం పోలీసు కాల్పులపై న్యాయవిచారణ, ప్రతిపక్షాల ఆరోపణలకు సంబంధించి కొన్ని సూచనలు చేశారన్నారు.

వివిధవర్గాలతో నెహ్రూ చర్చలు సమాప్తి

వివిధపార్టీల నాయకులతోను శ్రీ నెహ్రూ సంప్రదింపులు నేటితో పూర్తి అయ్యాయి. కాంగ్రెస్ నాయకులతోను, కమ్యూనిస్టు ప్రభుత్వంతోను నేడు కూడా శ్రీ నెహ్రూ చర్చలు జరిపారు. ఈ చర్చల అనంతరమే శ్రీ సంబూద్రిపాద్ పైప్రకటన చేశారు.

ఈ చర్చలపై రాష్ట్ర ప్రభుత్వం కడు అధికార ప్రకటన చేయవచ్చు.

'కేరళలో ఉద్యమ రూపం మారవచ్చు'

శ్రీ శంకర్ సూచన: కాల్పులపై న్యాయవిచారణకు కాంగ్రెస్ తీర్మానం

తిరువేంద్రం, జూన్ 24 : రాష్ట్రంలో ఈమధ్య జరిగిన పోలీసుకాల్పులపై న్యాయవిచారణ జరపాలని కోరుతూ కేరళ ప్రదేశ్ కాంగ్రెస్‌సంఘం నేడు తీర్మానించింది.

కమ్యూనిస్టుపార్టీ అనుసరించిన హింసాత్మక చర్యలను కాంగ్రెస్ సంఘం ఖండిస్తూ, ఈ చర్యలవల్ల సలుగురు కాంగ్రెస్ వారులు మరణించడం, అనేకమంది గాయపడడం సంభవించిందని తెలియజేసింది. పురికొల్పడానికి ఎలాంటి ప్రయత్నాలు జరిగినా, ప్రజలు అన్నిచోట్లా ప్రశాంతంగా వ్యవహరించారంటూ ఇకముందు కూడా శాంతియుతంగా ఉండవలసినదని కాంగ్రెస్ సంఘం ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

న్యాయ విచారణ జరుపవలసిన అవసరాన్ని శ్రీ నెహ్రూ కూడా గుర్తించారనే తాము భావిస్తున్నామనీ, ప్రభుత్వం యీ విచారణను జరపకపోతే, నిష్పాక్షికుల చేత ప్రదేశ్ కాంగ్రెసే అనధికార విచారణ జరుపుతుందని కేరళ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకర్ తెలిపారు.

ప్రదేశ్ కాంగ్రెస్ సమావేశానంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యవర్గం నుండి ఆదేశం వచ్చేవరకూ ప్రస్తుత ఆందోళన కొనసాగుతుందని శ్రీ శంకర్ చెప్పారు.

కాంగ్రెస్‌కు నెహ్రూ సలహా

ప్రదేశ్ కాంగ్రెస్ సమావేశంలో శ్రీ నెహ్రూ ఉపన్యాసాన్ని గురించి శ్రీ శంకర్ ఇలా చెప్పారు: "కేరళలో తాము కనుగొన్న పరిస్థితిని గురించి శ్రీ నెహ్రూ వివరించారు. ప్రస్తుతి పోరాటానికి గల అసలు కారణాలను ఉద్యమ పరిణామాలను శ్రీ నెహ్రూసరిగా అవగతం చేసికొన్నారని స్పష్టమైంది. కాని రాష్ట్ర ప్రభుత్వానికిగాని కేరళ కాంగ్రెస్ వారులకుగాని ఇవ్వవలసిన సలహాను గురించి శ్రీ నెహ్రూ ఇంకా ఒక నిర్ణయానికివచ్చినట్లులేదు. ఒక్క కమ్యూనిస్టుతీవ్రవాద రాష్ట్రంలోని మిగిలిన ప్రజలంతా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారని శ్రీ నెహ్రూకు బాగా తెలుసు. ఇక్కడ జరుగుతున్నది-ప్రభుత్వానికి ప్రజలంతా వ్యతిరేకం కావడం-అపూర్వమైనదని ప్రధానికి తెలుసు. పైగా యీ ఉద్యమంలో కులతాదిసంకుచిత తత్వాలకు స్థానంలేదనే విషయం కూడా ఆయన గ్రహించారు. కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని తొలగించే ఉద్యమంలో తమపాత్రను నిర్వహించడానికి అంగీకరించాలని ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం శ్రీ నెహ్రూకు ఏకగ్రీవంగా విజ్ఞప్తిచేసింది.

ఉద్యమ రూపం

"ఉద్యమం కొనసాగుతుందనే ప్రదేశ్ కాంగ్రెసు భావిస్తోంది. అయితే పోరాటం రూపం మారవచ్చు. కాని పోరాటం మాత్రం మరింత ఉధృతంగా సాగుతుంది. పార్లమెంటరీ బోర్డునుండి ఆదేశం వచ్చేవరకు ప్రభుత్వ కార్యాలయాలవద్ద పికెటింగ్ జరుగుతూనే ఉంటుంది."

కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని వ్యవధి పూర్తి అయ్యేలోగానే తొలగించవలసిన అవసరాన్ని శ్రీ నెహ్రూ గుర్తించారని ఆయనతో జరిపిన సంప్రదింపులనుబట్టి భావిస్తున్నారని శ్రీ శంకర్ అన్నారు.

కేంద్రప్రభుత్వాన్ని గురించి శ్రీ నెహ్రూ ఏమైనా సూచించారా అన్న ప్రశ్నకు సమాధానం చెప్పడానికి శ్రీ శంకర్ అంగీకరించలేదు. ఈ విషయాన్ని ప్రధాని తన మంత్రులతోను, కాంగ్రెస్ కార్యవర్గంతోను చర్చించవలసి ఉంటుందన్నారు. కేంద్రం కల్పించుకొని, రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేయవలసిన అవసరాన్ని ప్రదేశ్ కాంగ్రెస్ ప్రతినిధులు శ్రీ నెహ్రూకు వివరించారన్నారు.

తిరుచూర్‌లో మూడుచోట్ల, కాలికట్‌లో ఒకచోట ప్రదర్శకులపై నేడు పోలీసులు బెత్తాలను ప్రయోగించారు. తిరుచూరిలో పాఠశాలలవద్ద పికెటింగ్ చేస్తున్నవారిని తొలగించకుండా అడ్డుపడిన గుంపును చెదరగొట్టడానికి పోలీసులు బెత్తాలను ప్రయోగించారని అధికార ప్రకటనలో పేర్కొన్నారు. కాలికట్‌లో ఒక హైస్కూలు వద్ద కూడిన గుంపును చెదరగొట్టడంలో బెత్తాలను ఉపయోగించారు.

బుధవారం నాడు 1300 మంది అరెస్టు

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలోను నేడు 1300 మందిని అరెస్టు చేశారు. వీటిలో జిల్లాలవారీ సంఖ్య ఇలా ఉంది. కొట్టాయం 315 కొయిలాన్ 318; తిరువేంద్రం 191 ఎర్నాకులం, 171, తిరుచూర్ 102 అలప్పీ 91.

తిరుచూర్‌లో ఒక హైస్కూల్ వద్ద పికెటింగ్ చేస్తున్న విద్యార్థులను రోడ్డు పైలాగుకు వెళ్ళిరనీ, విద్యార్థినులను అరెస్టుచేయడానికి అడ్డుపడిన విద్యార్థులపై లాఠీ ప్రయోగం చేశారని స్థానిక పత్రికలలో వెలువడిన వార్తలను ప్రభుత్వం ఖండించింది.

ఉరవకొండ సహకార మిల్లుకు అప్పు

అనంతపురంజిల్లా ప్రణాళికల సంఘం విజ్ఞప్తి

అనంతపురం, జూన్ 24 : ఉరవకొండలో యేర్పాటు చేయదలచిన పత్తి ఉత్పత్తిదారుల నూలుమిల్లుకు పెట్టుబడిగా రు 10 లక్షలు డైరెక్టర్లు వసూలుచేసే మరతుపై ఇంకో రు 10 లక్షలు అప్పుగా ఇవ్వవలసినదిగా ప్రభుత్వానికి అనంతపురంజిల్లా ప్రణాళికల సంఘం విజ్ఞప్తిచేసింది.

ఉరవకొండలో ఈనెల 22 న జరిగిన ఈ సమావేశానికి జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఆర్. రామమూర్తి అధ్యక్షత వహించారు. జిల్లా ప్రణాళికల సంఘం సభ్యులూ శాసనసభ్యులూ జిల్లా అధికారులూ సమావేశానికి వచ్చారు.

స్థానికాభివృద్ధి పనులకు ఈ జిల్లాకు కేంద్రప్రభుత్వం రు 2,25,000 రాష్ట్ర ప్రభుత్వం రు 30,000 ఇచ్చినవి. ఈ మొత్తంఖర్చు చేసేందుకు తీర పథకాలను సిద్ధం చేశారు. ఇటువంటిపనులకు ప్రభుత్వంఇస్తున్న సబ్సిడీని నూటికి రు 50 నుంచి రు 75 కు పెంచవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు.

జిల్లాలో రెండు వ్యవసాయ పరిశోధనా కేంద్రాలను ఏర్పాటుచేసి, రైతులకు సకాలంలో విత్తనాలు అందజేయ వలసినదిగా శ్రీయుతులు టి. రామచంద్రారెడ్డి ఎ. చిదంబరరెడ్డి గారలు చేసిన ప్రతిపాదనను సమావేశంలో ఆమోదించారు.

తిమ్మనచర్లలో ఇప్పటి స్త్రీజనాభ్యుదయ కేంద్రం ఏర్పాటై మూడు సంవత్సరాలగడువు దాటినందున ఆ కేంద్రాన్ని ఉరవకొండకు మార్చాలనే ప్రతిపాదనను కూడా ఆమోదించారు. (స్వ. వి.)

హనుమాన్ ఘట్టం మరమ్మతుకు 20 వేలు

కాళి, జూన్ 22: ఇటీవల కూలిపోయిన గంగ ఒడ్డున హనుమాన్ ఘట్టం తిరిగి మరమ్మతులకు రు 20,000 రాష్ట్ర ప్రభుత్వం మంజూరుచేసింది. స్నాన ఘట్టాల చేరువలోని భవనాలన్నింటినీ పడగొట్టిస్తున్నారు. ఆ ప్రాంతంలో ఒక ఫార్లాంగు మేరకు ప్రమాదకర ప్రాంతంగా ప్రకటించి తీగలు అడ్డంగా కట్టారు. (స్వ. వి.)

చౌకడిపోల ద్వారా ఆహారధాన్యాల సప్లై

కార్మికుల అభ్యర్థన

విజయవాడ, జూన్ 22 : ఆంధ్రా సిమెంటు కంపెనీ కార్మికుల సంఘ సర్వసభ్య సమావేశం నిన్న జరిగింది. శ్రీ బి. లూథర్ అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ యస్. వి. సుబ్బరాజు నివేదిక సమర్పించారు.

నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షులు : శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు : శ్రీ బి. లూథర్, శ్రీ పేక్ అబ్దుల్లా, కార్యదర్శి : శ్రీ యస్. వి. సుబ్బరాజు, సంయుక్త కార్యదర్శి : శ్రీ పి. యస్. ఆర్. ఎ. వి. పి. శేషగిరిరావు, సహాయ కార్యదర్శులు : శ్రీ వై. సుబ్బారావు, శ్రీ కె. కోటేశ్వరరావు, కోశాధికారి : శ్రీ యల్. సుబ్బారావు;

ఆహార పదార్థాలధరలు నిర్ణయించి, పారిశ్రామిక ప్రాంతాలలో అవి చౌకడిపోలద్వారా కార్మికులకు అమ్మించాలని కోరుతూ తీర్మానించారు. ఆంధ్రా సిమెంటు కంపెనీ నిర్వాహకులు కార్మికులపట్ల అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ పారిశ్రామికశాంతిని కాపాడవలసిందిగా అభ్యర్థించారు.

వారణాసిలో ట్రక్కు ప్రమాదంలో ముగ్గురిమృతి

వారణాసి జూన్ 22: కలకత్తానుంచి వస్తున్న ట్రక్కు ఒకటి వారణాశిలో ట్రంకురోడ్డు క్రాసింగ్ వద్ద సైకిల్ రిక్షాతో నిన్న సాయంకాలం ఢీకొట్టింది సైకిల్ రిక్షాలోని 7 సంవత్సరాల బాలిక 19 సంవత్సరాల యువతి వారి ఒకే ఒక 9 సంవత్సరాల సోదరుడు అప్పటికప్పుడే మరణించారు. మొత్తం ముగ్గురు మరణించారు. ట్రక్కు డ్రైవరును అరెస్టుచేశారు. అప్పుడు వేగాన్ని సైకిల్ రిక్షా తొక్కుతున్న వ్యక్తికి ప్రమాదం తప్పింది. (స్వ. వి.)

పాలేరుచెరువు వద్ద లారీ ప్రమాదం

ముగ్గురు స్త్రీల మరణం

ఖమ్మం మెట్టు, జూన్ 28. నూర్యాపేట నుంచి ఖమ్మం మెట్టుకు వస్తున్న లారీ పాలేరు చెరువు కిట్టువద్ద రోడ్డుమీద యెడ్లబండితో ఢీకొట్టినందున బండిలోని ప్రయాణికులలో ఇద్దరు స్త్రీలు అప్పటికప్పుడే మరణించారు. ఇంకో రుగురు బాగా గాయపడ్డారు. గాయపడినవారిని ఖమ్మం ఆసుపత్రిలో చేర్చారు. ఆసుపత్రిలో మరో స్త్రీ మరణించింది. అంటే ఈప్రమాదంలో మొత్తం ముగ్గురు మరణించారు. లారీ డ్రైవరును, క్లీనరునూ పోలీసులు నిర్బంధంలోకి తీసుకుని దర్యాప్తు జరిపిస్తున్నారు. (స్వ. వి.)

దీర్ఘకాలిక ప్రాతిపదికపై అమెరికా సైనిక సహాయం

సిఫార్సులకు శ్రీ ఐసెన్‌హోవర్ సమ్మతి

వాషింగ్టన్, జూన్ 24: అమెరికా సైనికసహాయాన్ని ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం పొందుగించే బదులు, ఒక దీర్ఘకాలిక ప్రాతిపదికపై యివ్వాలన్న పరిశీలిత సంఘం సిఫార్సును అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ బలపరిచారు.

ఈ సైనిక సహాయ కార్యక్రమాలను రూపొందించటంలో విదేశాంగశాఖకు ప్రధానభూమిక యివ్వాలనే ప్రతిపాదననుకూడా అధ్యక్షుడు అంగీకరించారు.

సైనిక సహాయకార్యక్రమ వ్యవస్థీకరణ, పరిపాలనలను గురించి ఒక ప్రత్యేక సంఘం తయారుచేసిన 25 పుటలని వేదికను కాంగ్రెసుకు సమర్పిస్తే, శ్రీ ఐసెన్‌హోవర్ పైవిధంగా తెలియజేశారు. మాజీ సైనిక కార్యదర్శి శ్రీ విలియం డ్రేపర్ యీ సంఘానికి అధ్యక్షుడు.

ఏ ఏ దేశాలకు ఎంతెంత సైనిక సహాయం యివ్వవలసిందీ నేటి యీనివేదిక నిర్ణయించలేదు. కాని కొన్ని ప్రధానమైన సిఫార్సులనుమాత్రం సూచించింది.

1. సైనికసహాయాన్ని యిప్పుడు యిస్తున్నమాదిరి ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం పొందుగించే బదులు, మూడేళ్ళకు ఒకసారిచొప్పున నిర్ణయించాలి. తిరువాతి యీ సహాయ కార్యక్రమాన్ని అయిదేళ్ళ ప్రాతిపదికపై రూపొందించాలి.

2. ఈ సైనిక సహాయాన్ని స్వీకరిస్తున్నదేశం, అమెరికా సైనిక, విదేశ విధానాలను బలపరుస్తున్నట్లు, విదేశాంగ రక్షణశాఖలకు సమర్పించకలగాలి. అట్లా వివ్వాసం కలిగితేనే ఆయా దేశాలకు సైనికసహాయం యిస్తూ ఉండాలి.

3. ఈ సహాయాన్ని నిర్ణయించటంలో విదేశాంగశాఖ మొదటినుంచి ప్రమేయం కల్పించుకోవాలి.

ఈ నివేదికలోని ప్రధానమైన సిఫార్సులతో తాము ఏకీభవిస్తున్నట్లు అధ్యక్షుడు, కాంగ్రెసుకు తెలియబరచారు.

నెహ్రూ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

స్కూళ్ళదగ్గర పికెటింగులు వాకు నచ్చవు. ఇటువంటి గోలల్లో విద్యార్థులు ఇరుకునపడటం నాకు ఎంతమాత్రం ఇష్టంకాదు. బస్సులను ఆపడం మొదలైనవనులుకూడా మంచివికావు" అన్నారు.

"ఒక్కవిషయంమాత్రం చెప్పదలచుకున్నాను. నేను ఎవ్వరికీ ఎటువంటి ఆదేశాన్ని ఇవ్వలేదు. నా అభిప్రాయం ఏమిటో మాత్రం చెప్పి వస్తున్నాను అన్నారు.

"రాష్ట్రంలో ప్రభుత్వాన్ని స్థంభింప జేయాలన్న ప్రతిపక్షం సంకల్పాన్ని వెల్లడిస్తున్నారా? అని ఒక విలేఖరి ప్రశ్నించగా శ్రీ నెహ్రూ ఇట్లా సమాధానం ఇచ్చారు: స్థంభనం అనేది పెద్దమాట. ప్రతిపక్షం కొద్దిలోను గొప్పలోను, ఆపని చెయ్యాలనుకుంటున్నది. ఈపనిని పెద్ద ఎత్తున చెయాలన్న గొప్ప ఆలోచన కూడా ఈ ప్రతిపక్షాలకు వుండి వుండవచ్చు. కాని ఇటువంటి విషయాలను గురించి నిష్కర్షగా జవాబు చెప్పడం సాధ్యం కాని పని అయితే ఎవరు ఏమిచేసినా అందుకు కొన్ని మర్యాదలు, అవి వున్నాయి. ప్రభుత్వము ప్రతిపక్షాలు గూడా ఆ మర్యాదలను పాటించాలి. లేకపోతే అంతా పరమ అసభ్యంగా తయారై పోతుంది. మంచికి దారి ఏర్పడదు.

త్రివేంద్రంలో జరిపినమంతనాలకళ్లకట్టే ఫలితాలు ఏమిటని ప్రశ్నించగా ఇందులో హామీలున్నాయా కన్పించే ఫలితం ఏమీలేదని నాకు ఇక్కడ కల్గిన అభిప్రాయాలు ఏమిటో, వాటినన్నంటి ఢిల్లీలో వారికి తెలుయజేస్తానని శ్రీ నెహ్రూ సమాధానం చెప్పారు. ఇంకా ఇట్లా అన్నారు: ఇందులో రెండు విషయాలు వున్నాయి. ఒకటి ప్రభుత్వ విషయం, రెండు కాంగ్రెస్ విషయం భారత ప్రభుత్వానికి సంబంధించి నంతవరకు మేము ఈ పరిస్థితిని గూర్చి ఎప్పటికప్పుడు తెలుసుకుంటు వుంటాము కాంగ్రెసుకు సంబంధించి నంతవరకు పార్లమెంటరీబోర్డు కాంగ్రెస్ కార్యవర్గం ఆలోచించుకుంటాయి.

ఇంతవరకు కేంద్ర ప్రజలభావం ఏమిటో తక్కిన భారతదేశం అర్థం చేసుకోకపోవడం విచిత్రంగా లేదా? అని ఇంకో విలేఖరి ప్రశ్నించాడు.

శ్రీ నెహ్రూ అంగుకు ఇట్లా అన్నారు: అర్థం చేసుకోకపోవడం అంటూలేదు. అయితే అతిప్రతిమాత్రం అర్థంకాలేదు. దూరంనుంచి ఇటువంటి సంగతులను ప్రకటించడం కష్టంగా వుంటుంది. కేరళకు సంబంధించినంతవరకు మేము ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే వున్నాము. అయితే దగ్గరి సమాచారం తెలుసుకోవడానికి దూరం అడ్డుగా వుంటుంది. కేరళలో ఏమి జరుగుతుందో తెలుసుకోవడానికి దూరం తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నాము. ఇప్పుడు అయితే దగ్గరి సమాచార

థియోసాఫికల్ సెకండరీ గ్రేడ్ ట్రయినింగు స్కూలు, ఏలూరు.

రెండేండ్ల సెకండరీగ్రేడ్ (Non-Basic) ట్రయినింగు పాండిత్యలచిన వారగు, తమ దరఖాస్తులను జూలై 6 వ తేదీలోగా, రెండు రూపాయల రిజిస్ట్రేషన్ ఫీజుతోనూ, హెడ్మాస్టరుకు అందునట్లు పంపుకొనవలయును. గవర్నమెంటువారు స్థిరపరచిన అర్హతి లున్న వారి కందరికి ఇంటర్వ్యూ కార్డులు పంపబడును.

తోట్టుల వెంకట్రావు, హెడ్మాస్టరు.

టెండరు నోటీసు

గుంటూరుజిల్లా, తెనాలి తాలూకా, నేమూరు పంచాయితీకి యీ క్రింద సుదహరింపబడిన రబ్బీషు కార్డును సప్లయి చేయుటకు 11-7-1959 శని వారం మధ్యాహ్నం 2-0 గంటలకు యీ క్రింది సంతకము చేసినవారిచే సీలు వేసిన టెండర్లు తీసుకొనబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

వివరం.	డిపాజిట్లు.
రబ్బీషు కార్డు 1. (రబ్బరు టైర్లు)	రూ. 50-00 ఎక్స్టెన్షన్ ఆఫీసరు.

శహనాయి : ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్

ప్రకాష్ పికర్స్

"గూంజ్ ఉఠీ శహనాయి"

అలంకార్ - బెంగుళూరు

26-6-59 శుక్రవారం నుండి

త్వరలో

మద్రాసు, హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్నం తదితర పట్టణాలలో

డిస్ట్రిబ్యూటర్లు ఫేమస్ పిక్చర్స్, బెంగుళూరు & నికింజరాబాద్.

ఆంధ్ర : విజయ పిక్చర్స్, విజయవాడ.

ఎక్కువ లాభం కావలెనా ?

ప్రసిద్ధ KG బ్రాండు

గొప్ప నాణ్యమైన

జిప్ ఫాజనర్స్

- గట్టితనమునకు మన్నికకు గ్యారంటీ.
- మా ఫ్యాక్టరీలోని ఏర్‌కండిషనింగు వల్ల అతి గొప్ప సూక్ష్మము.
- ప్రపంచములోనెల్ల పెద్దదగు "YKK" జిప్ ఫ్యాక్టరీలో నిపుణతను గూర్చిన సంప్రతింపు

కెన్ గ్వాన్ కం. (కలకత్తా) ప్రైవేట్ లిమిటెడ్

5/బి, క్లైవ్ ఘాట్ స్ట్రీట్, కలకత్తా-1. ఫోన్: 22-7026

బొంబాయి ఏజెంట్లు : జి ఎదర్టన్ అండ్ కం ప్రై లి 28 ఎస్పాలో స్ట్రీట్ బొంబాయి 1 ఫోన్ 252669

దక్షిణ ఇండియా : కె. ఆర్. అండ్ కంపెనీ, 40 చిన్నతంబి వీధి, మద్రాసు-1. ఫోన్: 3519

Kalpana-TE



రెక్స్ "పానీయములలో రాజా"

ఆరెంజ్ స్క్వాష్ . లెమన్ స్క్వాష్ . లైమ్ జ్యూస్ కార్డియల్ . లెమన్ బార్లీ . మరియు నిరపాయ కార్న్ ప్రాడక్ట్స్ కో. (ఇండియా) ప్రైవేట్ లి., బొంబాయి-1

బాంబేకాని ఏజెంట్లు : ప్యారీ అండ్ కో., లిమిటెడ్.

ఉపసంబరులోగా కేంద్రానికి 50 వేల టన్నుల సన్నబియ్యం సరఫరా

రాష్ట్ర మిల్లు యజమానులసంఘం నిర్ణయం

విజయవాడ, జూన్ 24: ఈయేడు డిసెంబరులోగా 50 వేల టన్నుల సన్నబియ్యం కేంద్రప్రభుత్వానికి స్వచ్ఛందంగా ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ బియ్యం మిల్లుల యజమానుల సంఘ కార్యవర్గం ఈనెల 22 న కాకినాడలో జరిగిన సమావేశంలో నిర్ణయించింది.

ఈ యాభై వేల టన్నుల సన్నబియ్యం కేంద్రప్రభుత్వ ప్రతినిధులకు అందజేయవలసినదిగా తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు—మొత్తం నాలుగు జిల్లాలలోని బియ్యం మిల్లుల యజమానులకు తీర్మానంలో ఆంధ్రప్రదేశ్ బియ్యం మిల్లుల యజమానుల సంఘ కార్యవర్గం పలహా ఇచ్చింది. ఈ నెల 22 వ తేదీవాటికి అమలులోఉన్న కంట్రాక్టులనూ, బియ్యం సేకరణ వ్యవహారాలన్నింటినీ రద్దుచేసి, అంతినుకూ ఇచ్చిన సరుకును పైన పేర్కొనిన 50,000 టన్నులలో భాగంగా పరిగణించవలసినదిగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

75 వేల టన్నులసన్న బియ్యం ప్రభుత్వానికి ఇచ్చే పథకాన్ని రూపొందించి పని జరిపితే ఇకనుండు బియ్యంసేకరణ నిలిపివేస్తామని కేంద్రప్రభుత్వ ఆహార శాఖ మంత్రి శ్రీ ఎ. పి. జైన్ ఇటీవల ఇచ్చిన హామీ దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ మిల్లుల యజమానుల సంఘ కార్యవర్గం ఇప్పుడు ఈ నిర్ణయం చేసింది. మామూలుగా ఈ నాలుగు జిల్లాలనుంచీ ఉత్తర భారతదేశానికి లక్ష 75 వేల టన్నుల సన్నబియ్యం ఎగుమతి అవుతూంటవి.

పైన వివరించిన నాలుగు జిల్లాలలోని బియ్యం మిల్లుల యజమానులు సుమారు పది వేలటన్నుల బియ్యం రాష్ట్రప్రభుత్వానికి ఇవ్వాలనికూడా రాష్ట్రసంఘం నిర్ణయించింది.

సహకార సేద్యం పరిణామాలు

నెహ్రూ గమ్యం చాలి: తిమ్మారెడ్డి సూచన

కాకినాడ, జూన్ 23: "సిద్ధాంతరీత్యా సహకారసేద్యం మంచిదే. అయినా ఆచరణలో చివరకు విఫలతాలు కలుగకుండా చూడాల్సివున్నది. ప్రధాని శ్రీ నెహ్రూ నిష్కల్మష హృదయంకలవారు. కనుక సహకార సేద్యం పరిణామాలను వారు గుర్తించాలని మనం కోరుతున్నాము. అంతేగాని వారి విధానాన్ని మనం వ్యతిరేకించటం లేదు. వారు ఏర్పాటు చేయనున్న సహకార సంఘాలు లాభదాయకమే" అని మంత్రి శ్రీ తిమ్మారెడ్డి నేడు సెంట్రల్ బ్యాంకులలో జిల్లా రైతుల సమావేశంలో స్పష్టం చేశారు.

శ్రీ తోట రామస్వామి, శ్రీ గురిశెట్టి గోపాలరావు వ్యాఖ్యానించారు. ట్రాక్టర్ల విషయంలో అధికారుల జైఖరి, రైతుల ఇబ్బందులు గురించి శ్రీ గోపాలరావు నివేదించారు. రెండవ పంటకు నీరు సరఫరాలో చాలా పక్షపాతం, అవినీతి, కొనసాగుతున్నవని కొందరు రైతులు మంత్రికి విన్నవించారు.

శ్రీ తిమ్మారెడ్డి మాట్లాడుతూ "కర్షక సమాజ్" శాఖలను గ్రామాలవారీగా, తాలూకావారీగా కూడా బలంగా నిర్మించుకోవాలని సూచించారు. దీని ద్వారా ఎరువులు, పరికరాల, సంపాదించడం, అధికారులకు రైతుల ఇబ్బందుల నివేదించడం, న్యాయమువుతుందన్నారు. ఇంకా ఇలా చెప్పారు.

"కార్మికులను చూసి అయినా రైతులు నేర్చుకోవాలి. వర్గసంఘాలు పటిష్టం చేసుకోవాలి. అప్పుడే ఉద్యోగులు మనవారుగా ఉంటారు. లేకపోతే అలవా, పాలవా ఉంటారు. ఉదా: బండిపట్టాలు కావాలంటే ఎంతో అవస్థగా ఉంది. దళారీలు వీటిని సహకార సంఘాలద్వారా రు 39 లకు కొని, వాళ్ళు రు 75, రు 80 లకు అమ్ముతున్నారు. ఈ గుడ్డితి తొలగాలంటే ఐక్యత అవసరం. మన కర్షక్ సమాజ్ రాజకీయాలకు అతీతంగా వుండటం చాలా ముఖ్యం."

శ్రీ తోట రామస్వామి వందన మర్పించారు.

మద్రాసుకు ఆంధ్ర ధాన్యం దిగుమతి

సేకరణనుండి మినహాయింపు

మద్రాసు, జూన్ 23: ఆంధ్రప్రదేశ్ నుండి దిగుమతిచేసే ధాన్యమును సేకరణ నుండి తక్షణం మినహాయించాలని మద్రాసు ప్రభుత్వంవారు నిశ్చయించారు.

ఆహారమంత్రి శ్రీ భక్తవత్సలం ఈ విషయాన్ని పల్లడించి ధాన్యం దిగుమతి చేసేవారు రైల్వేరసీదులు దాఖలా ఎంత ధాన్యం దిగుమతిచేసిందీనూత్రం తెలియజేయవలసి వుంటుందని అన్నారు. రాష్ట్రంలో నిమిల్లర్లు, వర్తకులకోర్కె మేరకు సరించి ప్రభుత్వం ఈచర్య తీసుకున్నట్లు ప్రభుత్వ ప్రకటనలో తెలియజేశారు.

నేపాల్ ఉత్తరసరిహద్దుకాపలాకేంద్రాలు

భారతీయులను పంపివేయడానికి ప్రభుత్వ తకం

ఖాట్మాండు, జూన్ 23: తమఉత్తర పరిహద్దులోని 18 పరిశీలక కేంద్రాలలోనుగల భారతీయులను స్వదేశానికి పంపించందుకు నేపాల్ ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించింది. ఈ కేంద్రాలలో పనిచేయడానికి సాంకేతికులను, రేడియో ఆపరేటర్లకు నేపాల్ ప్రభుత్వంజట్టులవారీగా శిక్షణఇస్తోంది. ఈ కేంద్రాల్లో ప్రస్తుతం 85 మంది భారతీయ సాంకేతికులున్నారు. తమవారిని స్వదేశానికి తెచ్చుకు నేందుకు వీలుగా నేపాల్ వారికి శిక్షణ ఇవ్వవలసిందని భారతప్రభుత్వం ఎప్పటినుంచో కోరుతోంది.

మహిళల బేసిక్ ట్రెయినింగు స్కూలు

నిడుబ్రోలులో జూలై 1 నుంచీ ప్రారంభం

నిడుబ్రోలు, జూన్ 23: రు 45,000 ఖర్చుతో నిడుబ్రోలులో ప్రభుత్వ స్త్రీల ట్రెయినింగ్ పాఠశాల జూలై మొదటి తేదీ నుంచీ ప్రారంభ మవుతుంది. ఇందుకు సంబంధించిన ఉత్తరువులను ప్రభుత్వం జారీ చేసింది. ఈ శిక్షణా కేంద్రానికి అనుబంధంగా ఒక ప్రాథమిక పాఠశాల, విద్యార్థినులవసతి గృహం కూడా ఉంటవి. ప్రారంభంలో వంద మంది విద్యార్థినులను చేర్చుకుంటారు.

ఈ పాఠశాలకు భవనాలనూ, భూములూ ధనమూ ఇస్తానని చెప్పారు వాస్తవ్యురాలు శ్రీమతి కొల్లి సుంగమ్మ కిందటి సంవత్సరం వాగ్దానం చేశారు. ఆమెను సంప్రదించి ఈ సంస్థ పేరు వ్యవహారం నిర్ణయించ వలసిందిగా గుంటూరులోని బాలికల పాఠశాల ఇన్‌స్పెక్ట్రెస్‌ను ప్రభుత్వం కోరింది.

ఈ మహిళల శిక్షణా కేంద్రానికి పాలుసరి ఖర్చు రు 31,000. ప్రారంభి ఖర్చు రు 14,000 అని ప్రభుత్వ ఉత్తరువులో ఉన్నది. (స్వ. వి.)

ఖమ్మం జిల్లా పంచాయతీ ఎన్నికలు సమాప్తి

232 పంచాయతీలలో 142 కాంగ్రెసు వశం:

ఎన్నికల తగవులు విస్మరించాలని విజ్ఞప్తి

ఖమ్మంమెట్టు, జూన్ 23: "ఖమ్మం జిల్లాలో గ్రామ పంచాయతీ యెన్నికల కార్యక్రమం ముగిసింది. జిల్లాలోగల మొత్తం 232 గ్రామ పంచాయతీలలోనూ, ఈ యెన్నికలలో కాంగ్రెస్ పక్షం 142 పంచాయతీ సంఘాలను గెల్చుకుని ఘన విజయం సాధించిందనీ, జిల్లాలోగల 11 అభివృద్ధి కేంద్రాలలోనూ, తొమ్మిది అభివృద్ధి కేంద్రాలు సంపూర్ణంగా కాంగ్రెస్ పలుకుబడిలోనికి వచ్చాయనీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు నిన్న యిక్కడ "మా విలేఖరి"తో అన్నారు.

"జిల్లాలలో డెమొక్రాటిక్ పార్టీ ప్రజాపాలసీను పార్టీలు ఘోరమైన పరాజయం పాలైనవి. ప్రధాన ప్రతిపక్షమైన కమ్యూనిస్టు పార్టీ బలం, పూర్తిగా సన్నగిల్లుతూన్నట్లు యెన్నికలు ఋజువు పరిచినవి. కమ్యూనిస్టులు ఓటర్లను భయభ్రాంతులుగా చేయడానికి తీవ్ర కృషి చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలమీద ప్రజలమీద అక్కడక్కడా దౌర్జన్యాలు సాగించడం, కాంగ్రెస్ పతాకాలను తగులబెట్టడం లాంటి హింసా చర్యలు జరిపినప్పటికీ, ప్రజలు అక్కడికక్కడే కాంగ్రెస్‌పక్షపు విజయాలను కల్పిస్తూ తమ అభిమానం ప్రదర్శించారు. స్వతంత్రులుగా ఆయా చోట్ల కొన్ని ప్రాంతాలలో నిలబడిన కొందరు అభ్యర్థులను బలపరచి గెలిపించడానికి కాంగ్రెస్ కృషి చేసింది. వీరంతా కాంగ్రెస్ నియమాలను పాటించి తీరగలరు" అని శ్రీ వెంగళరావు వివరించారు.

గ్రామ పంచాయతీలకు మాతవంగా యెన్నికైన కాంగ్రెస్ వారులు, గ్రామ పరిపాలనలో పార్టీ విభేదాలు మాని, సర్వ వర్గాల ప్రజల అభివృద్ధికి పాటుబడి, పారదర్శకంగా, ప్రజా సేవకులుగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ ప్రతిష్ఠను ఇనుమడింప చేయాలని శ్రీ వెంగళరావు విజ్ఞప్తి చేశారు."

అ. భా. పారిశ్రామిక ప్రదర్శన సంఘం

అధ్యక్షుడుగా మంత్రి రంగారెడ్డి ఎన్నిక

హైదరాబాదు, జూన్ 23: రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి 1959-60 సంవత్సరానికి అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన సంఘం అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

ఈ క్రిందివారు ఇతర కార్యనిర్వాహకులుగ ఎన్నుకోబడ్డారు. ఉపాధ్యక్షుడు: శ్రీ రాయ్ శంకర్జీ, గౌరవ కార్యదర్శి: హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ పబ్లిసిటీ ఆఫీసరు శ్రీ యం. నరసింగరావు, గౌరవ సంయుక్త కార్యదర్శి: అసిస్టెంటు ఇంజనీరు శ్రీ భగవాన్ సింగ్, గౌరవ కోశాధికారి: ఉస్మానియా విశ్వవిద్యాలయం రీడరు శ్రీ అబుల్ జబ్బార్ ఖాన్; కార్యవర్గ సభ్యులు: డాక్టరు యం. చెన్నారెడ్డి, మీర్ అక్బర్ అలీఖాన్, యల్. యన్. గుప్త, బి. జయసేన. బి. మోహన్ రెడ్డిగార్లు.

కాశ్మీర్ భారతరాష్ట్రం

రష్యా వైఖరిలో మార్పు లేదన కరణసింగ్ ప్రకటన

శ్రీనగర్, జూన్ 23: కాశ్మీరు భారత రాష్ట్రంగానే సోవియట్ ప్రభుత్వము ప్రజలు, ఎప్పుడూ భావిస్తుంటారనీ, యిటీవలి రష్యా పర్యటనలో తమగౌరవార్థం జరిపిన విందులోనూ, సన్మానసభలలోనూ, సోవియట్ నాయకులు యిదే విషయాన్ని అనేకసార్లు నొక్కి చెప్పారనీ, జమ్మూ కాశ్మీర్ సదర్-ఇ-రియాసత్ యువరాజ్ కరణ్ సింగ్ నేడిక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ విల్లడించారు.

భారతదేశంలో కాశ్మీర్ చేరికకే వలం రాజ్యాంగరీత్యామాత్రమే కాకుండా గర్భశాస్త్రరీత్యాకూడా సమగ్రంగా అయినట్లు శ్రీ కృష్ణమేనోతోసహా సోవియట్ అగ్రనాయకులందరూ సుస్పష్టం చేశారని తమ పర్యటనానుభవాలను వివరిస్తూ యువరాజ్ కరణ్ సింగ్ చెప్పారు.

రష్యా ప్రభుత్వము, ప్రజలూ కూడా తాము లోగడ ప్రకటించిన అభిప్రాయానికే అంటిపెట్టుకొని ఉన్నారన్నారు.

ఇండోనీసియాలో రాజకీయ ప్రతిష్ఠంభన

జకార్తా, జూన్ 23: ఇండోనీసియాలో చాలకాలంగా నీర్పడి ఉన్న రాజ్యాంగ ప్రతిష్ఠంభనను పరిష్కరించే మార్గం పై అధ్యక్షుడు డాక్టర్ సుకర్నోకు, ప్రభుత్వానికి అంగీకారం కుదిరినదని 'సలహా ఇండోనీషియా' పత్రిక నేడు ప్రకటించినది.

ఆ ఒప్పందం వివరాలను ఈ పత్రిక వెల్లడి చేయలేదు. అయితే 1945 నాటి రాజ్యాంగ చట్టాన్ని తిరిగి అమలు పరచుతూ అధ్యక్షుడు ఉత్తర్వు జారీచేయవచ్చునని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. దేశాన్ని పాలించడానికి డా॥ సుకర్నో కోరుతున్న నియంతృత్వాధికారం ఆ రాజ్యాంగ చట్టం క్రింద ఆయనకు లభిస్తుంది.

డా॥ సుకర్నో ప్రస్తుతం కొంబోడియాలో పర్యటిస్తున్నారు. జూన్ 28ని కాని, 29వ తేదీని కాని ఆయన దేశానికి తిరిగి వస్తారు.

ఈలోగా పదాతిబలాధ్యక్షుడు లెఫ్టినెంట్ జనరల్ అబ్దుల్ హారిస్ నాసూషన్ సైనికపాలకుడుగా తనకు ఉన్న అధికారాలు ఉపయోగించి దేశంలో రాజకీయ కార్యకలాపాలు అన్నీ నిషేధిస్తూ, ఏలాంటి పరిస్థితి అయినా ఎదుర్కొనడానికి సంసిద్ధంగా ఉండమని పదాతి బలాన్ని ఆదేశించారు.

అస్సాం రవల్లో 50 వేల కుటుంబాలకు నిరాశ్రయం

గౌహతి, జూన్ 22: ఉత్తరకూరుప్ ప్రాంతంలో సంభవించిన వరదలమూలంగా దాదాపు 50 వేల కుటుంబాలు నిలువ నీడలేక అల్లాడుతున్నారనీ, 250 చదరపు మైళ్ళ మేర జలమయమై పోయిందనీ అధికారుల అంచనా.



చాంపియన్ (రబ్బర్)

కారిపోకా, అలంకారవస్తువా, మరకలు పడుతూనుండే పెన్. వ్రాయుట వినుగెత్తించి శ్రమ తుచివేస్తుంది. చాంపియన్ పెన్ ఇది కల్పితమైన అద్భుతమైన సాంకేతిక నైపుణ్యంతో విశ్వసించదగినట్టిది వ్రాయుటకు శ్రమలేకుండా ఆహ్లాదకరంగా వుంటుంది. అనేక విధములైన నమూనాలలోను రంగులతోను అందరికీ అనుకూలమైన రకపు బోదుపనున్నవి.

సుజరాత్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్,

కార్తీక మాన్షన్ కిట్టింగ్, బోహర్ రోడ్, బొంబాయి-2.



వలభైవేల బత్తాసులు, - ఆలోచించుకోండి- ప్రతిదినము సామ్‌సన్స్ ఉడుపులకు కుట్టబడుచున్నవి. సామ్‌సన్స్ తాము తయారు చేసే ఉడుపులకు నాణ్యమైన వస్త్రములను యెన్నుకొనేటట్లే, స్వల్పమైన బట్టల విషయమైకూడా మిక్కిలి జాగ్రత్త తీసుకొనెదరు. సామ్‌సన్స్ ఉడుపులు - అందమైన బట్టలకు పెట్టిన పేరు - అనేకయేండ్ల టైయిలరింగు అనుభవముతో వారి ప్రఖ్యాతి వ్యాప్తి చెందింది. సామ్‌సన్స్ రెడీమేడ్ ఉడుపులు శ్రేష్ఠతి, మన్నిక, సరసములో పాటిలేనివి.

SAMSONS DRESSES

ఇండియా అంతట అంగీకారంపొందిన ఏజెంట్లు, డీలర్లు :

ది బెంగుళూరు డ్రెస్ మాన్యుఫాక్చరింగ్ కం.,

(ప్రొప్రై: కే. హెచ్. సామరావు సన్సు)

12, లాలీబాగ్ రోడ్, బెంగుళూరు-2.

తంతి : 'SAMSONS' పో.బ. నెం. 566. ఫోన్: 2213

డిస్ట్రిబ్యూటర్లు :

ఆంధ్ర. శ్రీ కృష్ణ పిక్చర్స్, నీడెడి. భాస్కర్ పిక్చర్స్, నైజామ్. మహేశ్వరి పిక్చర్స్,

నేడే గొప్ప చిత్రం విడుదల

సెలెక్ట్ — మద్రాసు

ప్రతిదినము మ. 9-15; సా. 6-15; రాత్రి 9.30 కి

పుణ్యాలు కానికి దారితీసే పవిత్రయాత్రలు...బదరీనాథ్, పూరీ, రామేశ్వరం, ద్వారక, కాశీ, మథుర, కేదారీనాథ్, మొదలైన 293 పుణ్యక్షేత్రాలు గేవాకలర్ లో ప్రదర్శించే చిత్రం.

"తీర్థయాత్ర"

(పవిత్ర భారతదేశము)

తారాగణం: జయమాల, మహిపాల్,

నిండైన సంగీతం, ఉల్లాసము, కథగల చిత్రం.

గోపాల్ ప్రొడక్షన్సు

వారి

"సతి కామమ్మ"

నిర్మాత: ఆకుల లక్ష్మయ్య

నిర్మాణ నిర్వహణ: యస్. రామవయ్య

డైరెక్షన్: యస్. వి స్వామి

రచయిత: నారపరెడ్డి

అజీర్తివల్ల బాధపడకండి!

మెక్లీన్ బ్రాండ్

ఇండిజెషన్ పౌడర్

ఒక్క మోతాదు చాలాకాలంవరకూ అజీర్తి లేకుండా నివారిస్తుంది

అజీర్తి సామాన్యంగా మీ కడుపులో ఆత్యధికంగా వాయువు చేరుటవల్ల కలుగుతుంది. రాలా చికిత్కరం మీకు తాత్కాలిక ఏవారణ మాత్రమే సమకూర్చును. ఎందుచేతనగా కొద్దికాలంపైచరుచవాత ఆత్యధికవాయువు మరల చేరకుండా అని నిరోధింపజాలవు.

కాని ఇప్పుడు, మెక్లీన్ బ్రాండ్ ఇండిజెషన్ పౌడర్ రాలా కాలంవరకూ అజీర్తి లేకుండా నివారిస్తుంది, ఎందుచేతనగా దీనిలో ఆపాదరంపైన కొత్త ఔషధ పదార్థముల మిశ్రమముగలదు. తక్షణ వాపు నివారణకోసం ప్రసిద్ధ మెక్లీన్స్ కార్మోనేట్స్, రాసికోతు కడుపులో ఆత్యధిక వాయువు చేరకుండా నిరోధించే సిమిత్తం అల్యూమినమ్ హైడ్రాక్సయిడ్ దీనియందు మీకు లభించుచున్నవి— అందువల్ల ఇది మీకు రాలాకాలంవరకూ అజీర్తి లేకుండా నివారించుచున్నది.

దీనిలో మాత్రమేగల ఈ ప్రత్యేక మిశ్రమము మెక్లీన్ బ్రాండ్ ఇండిజెషన్ పౌడర్‌ను కడుపులో రాలుమాలిన సిమిత్తం వైద్యశాస్త్రీయంగా ఇప్పటివరకూ కనిపెట్టబడిన అత్యుత్తమ చికిత్స (వరంగానిచరం) గా చేసినది. నేడే మెక్లీన్ బ్రాండ్ ఇండిజెషన్ పౌడర్‌ను కొనండి—ఇది, లాల్తి మరియు పేపరీ సైజులలో, ప్రత్యేక సీలు, తెలుపు, పసుపుపచ్చ రంగుల కార్టన్లయందు దొరుకు చున్నది.

అనర్థ నివారణకోసం ఎల్లప్పుడూ 'Alex C. Walker' అనునంతకమునుచూడండి.

ముఖ్య గమనింపు: మెక్లీన్ బ్రాండ్ ఫెమక్ పౌడర్ ఫ్రూనే దానికంటె రాలా ఎక్కువ గుణవంతమైన చికిత్సగా ఈ ప్రత్యేక పైన పొడపోళ్ళతో తయారు చేయబడినది.

గ్లాక్సో లేబొరేటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి — 16

ప్రతి శుక్రవారం కిడియో కలర్ సీ — 41 72 మధ్యన మరియు సా॥ 6-30 నుండి 6-45 గంటల మధ్య వినండి.

క్రీడారంగం

వింబుల్‌డన్ టెన్నిస్ సింగిల్స్ పోటీల్లో కృష్ణ గెలుపు

లండన్, జూన్ 24: వింబుల్‌డన్‌లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్ సింగిల్స్ పోటీలలో నేడు భారత ప్రతినిధి రామనాథన్ కృష్ణన్ మూడు సెట్లలో బి. ఫిలిప్స్‌మూర్ (ఆస్ట్రేలియా) ను ఓడించి మూడవ రౌండు చేరుకొన్నారు. స్కోరు 6-2, 6-2, 6-3.

ఈ ఏడాది వింబుల్‌డన్ ఛాంపియన్‌షిప్ గెలుపొందే అటగాడుగా పరిగణిస్తున్న అలెక్స్ ఒల్మెడో (అమెరికా)కు, కృష్ణన్‌కు మూడవరౌండులో శుక్రవారంనాడు పోటీ జరుగుతుంది. ఒల్మెడో ఈ వారి దక్షిణాఫ్రికా ప్రతినిధి ఎఫ్. ఆర్. మాండెవ్ స్టామ్‌ను ఓడించారు. స్కోరు 6-1, 6-1, 6-3.

కృష్ణన్, ఫిలిప్స్ మూర్‌లపోటి 55 నిమిషాలలో ముగిసినది. కృష్ణన్ మహా వేగంగా బలంగా సర్వ్ చేశారు. వాలీయింగ్ లోకూడా విశేషమైన నైపుణ్యం ప్రదర్శించారు. అవలీలగా విజయం సాధించారు.

వింబుల్‌డన్ పోటీలలో పాల్గొంటున్న అటగాళ్ళలో ఏడవవాడుగా పరిగణిస్తున్న కె. నిషుల్స్ 5 (డెన్మార్క్)ను ఆస్ట్రేలియా ప్రతినిధి ఆర్. లేవర్ ఓడించారు. స్కోరు 10-8, 6-4, 7 5.

రెండవ రౌండు పోటీలలో ఆర్. కె. విల్సన్, ఒ. సిగోలా, జి. ముల్లాయ్ ఎర్ల్ బ్యుఖాల్జ్, ఎన్. ఎ. ఫ్రెజర్, ఆర్. హ్యూయిట్, ఆర్. ఎమర్సన్, బి. మాక్, ఎ. సీగల్ మున్నగు ప్రముఖ అటగాళ్లుకూడా గెలుపొందారు.

బ్రాజిల్ ఛాంపియన్ కుమారిఎస్ సన్‌బ్యూనో నిన్న స్త్రీల సింగిల్స్ పోటీలలో కుమారి పౌలిస్ ఎడ్వర్డ్స్ (బ్రిటన్)నుఓడించారు. స్కోరు6-1, 6-3.

శ్రీమతి క్రిస్ బ్రాడర్ (పూర్వం కుమారి మర్లీ బ్లూమర్) ను రెండవ రౌండులో ఈ వేళ కుమారి బి. సుంబర్సన్ ఓడించారు. స్కోరు 8-6, 2-6, 8-6 రెండవ రౌండు పోటీలలో కుమారి డి. ఆర్. హార్డ్, శ్రీమతి బి. జి. ఫ్లీట్జ్ మున్నగువారుకూడా గెలుపొందారు.

లాంకషైర్ 5 వికెట్లకు 400

భారతజట్టుతో క్రికెట్ పోటీ

మాంచెస్టర్, జూన్ 24: ఇక్కడి ఓల్డ్ ట్రాఫర్డ్ మైదానంలో నేడు భారతజట్టుతో ప్రారంభమైన మూడు రోజుల క్రికెట్ పోటీలో ఆట ముగిసే సరికి లాంకషైర్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో అయిదువికెట్ల నష్టానికి 400పరుగులు చేశారు.

'పిచ్' బాట్స్‌మన్‌కు అనుకూలంగా ఉన్నది. ఈ మైదానంలో నే జూలై 23 వ తేదినుంచి ఇంగ్లండు భారతదేశానికు నాలుగవ టెస్టు జరుగుతుంది.

ఈ వేళ లాంకషైర్ ఇన్నింగ్స్‌లో జి. ఫుల్లార్ 137 పరుగులు చేశారు. ఫుల్లార్, కె. గ్రీవ్స్ (95) కలిసి మూడవ వికెట్‌కు 187 పరుగులు చేశారు.

గంటలతరబడి భారతీయ బౌలర్లు ఎంతో కష్టపడితేగాని వారిని అవుటు చేయలేకపోయారు. ఫుల్లార్ చాలాసమర్థంగా దాదాపు నాలుగు గంటలసేపు బాట్ చేశారు. మొత్తం 16 బౌండరీలు కొట్టారు. గ్రీవ్స్ మూడుగంటలపైగా బాట్ చేశారు. ఒక "సిక్స్" 13 బౌండరీలు కొట్టారు.

స్కోరు వివరాలు: లాంకషైర్ మొదటి ఇన్నింగ్స్—బార్బర్ 48, బ్రూక్స్ 18, ఫుల్లార్ 137, గ్రీవ్స్ 95, బౌండ్ (నాట్ అవుటు) 66, కెల్సన్ 4, బూత్ (నాట్ అవుటు) 28. ఎక్స్‌ట్రా 4. మొత్తం అయిదువికెట్లకు 400.

వికెట్లుపడ్డ మైనదశెలు: 1 47, 2-88, 3 270, 4-311, 5-320.

బౌలింగు వివరాలు:

దేశాయ్	31-1-133-1.
జయసింహ	9-2 18-1
మంకడ్	16-1-61-0
ఉమ్రిగార్	1 8-17-1
నవ్కార్	23-6-66-1
కృపాల్ సింగ్	26-4-78-1
ఘోర్పడే	5-1-23-0

దక్షిణ రైల్వేజట్టు గెలుపు

మద్రాసు, జూన్ 25: పోలీస్ సర్వీస్ స్పోర్టు నిర్వహిస్తున్న మనిలీ ఛాలెంజ్‌కప్ ఫుట్‌బాల్ టూర్నామెంటులో గతిసాయంకాలం ఎమ్. యు. సి. మైదానంలో దక్షిణ రైల్వే ఇండియన్ నేవీ స్టిట్యూట్ జట్టు 5-0 గోల్సుతో సులభంగా కోయంబత్తూరు హిందూ యూనైటెడ్‌ను ఓడించాగు.

దక్షిణరైల్వే జట్టు తిరువళ్ళూరు ప్రకాశ్, రామచంద్రన్ చెరి రెండు గోల్స్, మదనగోపాల్ ఒకగోలు చేశాగు.

ఈ వేళ రెండవరౌండులో దక్షిణ రైల్వే ఇన్‌స్టిట్యూట్. ఇంటిగ్రల్ కోచ్ ఫాక్టరీ జట్లకు పోటీ జరుగుతుంది.

జాతీయ జిమ్నాస్టిక్ ఛాంపియన్‌షిప్ పోటీలు

బొంబాయి జూన్ 24: నాలుగవ జాతీయ జిమ్నాస్టిక్ (సాముగరడీలు) ఛాంపియన్‌షిప్ పోటీలు పూనాలో జూన్ 26 నుంచి 28 వ తేదీవరకు జరుగుతాయి. ఈ ఏడాది ఛాంపియన్‌షిప్పుకు సాయుధ బలాల స్పోర్ట్స్ కంట్రోలు బోర్డు నిర్వహిస్తున్నది పురుషుల జట్ల పోటీలలో వ్యక్తులపోటీలలో బాలబాలికల పోటీలలో పాల్గొనడానికి పదిగా పాల్గొనుంచి 60 మంది పస్తారనిబోర్డు ప్రకటించినది.

వారిలో ప్రముఖులు క్యాప్టన్‌లాల్ (ఢిల్లీ) అనంత్ రావ్ (సర్వీసెస్) ఈ ఇద్దరు కూడా భారతి ప్రతినిధులుగా మెల్బోర్న్‌లో జరిగిన ఒలింపిక్ పోటీలలో పాల్గొన్నారు.

బెర్లిన్ సమస్య: పాశ్చాత్యుల వైఖరి

అమెరికా విదేశాంగమంత్రి వివరణ

వాషింగ్టన్, జూన్ 24: బెర్లిన్ విషయమై నిర్దిష్టంగా ఘనాపాఠీలపాటు జరుగాలనటంలో ఒక అంగీకారానికి రావటానికి కొంతవరకు అవకాశాలు ఉన్నట్లు జినీవా విదేశాంగ మంత్రుల సమావేశంలో వెల్లడి అయిందని అమెరికా విదేశాంగమంత్రి శ్రీ క్రిస్టియన్ హెర్టర్ తెలియజేశారు. పాశ్చాత్యుల దృష్టిలో పశ్చిమ బెర్లిన్ స్వతంత్రంగా యిట్లాగే యికుంగుగూడా ఉండటానికి సోవియట్ యూనియన్ ఆమోదిస్తే, ఒక ఒడంబడికి కుదురుతుందనే విశ్వసిస్తున్నాను. అని అమెరికా ప్రజలను ఉద్దేశించి టెలివిజన్‌లో ప్రసంగిస్తూ శ్రీ హెర్టర్ వెడక్కడ స్పష్టం చేశారు.

"ఇది జటిలమైన సమస్య. స్వతంత్రులైన పశ్చిమ బెర్లిన్ పౌరులలో 20 లక్షల మందికోసం గా తీసుకొనివల్లి అస్వతంత్రులైన తూర్పు యూరప్ ప్రజలతో చేర్చాలని సోవియట్ యూనియన్ నిర్ణయించింది. ఈ పట్టును విడవకుండా కూచుంటేమాత్రం ఒడంబడికి ఏదీహ్యాంగం కాదు.

సోవియట్లు: యీ భావాన్ని వదులుకుంటే, మన అన్నిజాతీ వారి పరువు ప్రతిష్ఠలకు, ప్రయోజనాలకు అనుగుణమైన ఒడంపడికను సాధించవచ్చు.

ఏమైనప్పటికీ బెర్లిన్‌పై ఒక ఒప్పందాన్ని సాధించటానికి మనము కృషి చేస్తూనే ఉంటాము. అయితే మనలను నమ్ముకొనిఉన్న పశ్చిమ బెర్లిన్ ప్రజల స్వాతంత్ర్యాన్నిమాత్రం అమెరికా ఎన్నటికీ కుదవ బట్టగు.

మనము, పశ్చిమ బెర్లిన్ పౌరులు, యింకా ప్రపంచ వ్యాప్తంగా గల స్వతంత్ర ప్రజలు అంతా ఒకటే. మనకందరికీ అని నాభావసంబంధంఉన్నది. వారి స్వేచ్ఛ సన్నగిల్లితే, మనదిగూడా విధిగా సన్నగిల్లుతుంది. అని శ్రీ హెర్టర్ స్పష్టంచేశారు.

అణ్వస్త్ర పరీక్షల పరిశోధన కేంద్రాలు

జెనీవా, జూన్ 22: అణ్వస్త్ర పరీక్షల నిషేధాన్ని పరిశీలించేందుకు ఏర్పాటుచేసే కేంద్రాలలోని నియామకాలపై అమెరికా, బ్రిటన్‌లు సూచించిన కొత్త ప్రతిపాదనలను నేడు రష్యా నిరాకరించింది. అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై జరుగుతున్న ప్రాచ్య, పాశ్చాత్య రాజ్యాల సమావేశంలో యీ సూచనలు చేశాగు.

సోవియట్ యూనియన్‌లో నెలకొల్పే కేంద్రాలలో నాలుగు ప్రధాన పనులను రష్యనులు తీసికొనవచ్చునని ఈ ప్రతిపాదనలో పేర్కొన్నారు. ఇది తమకు అంగీకారం కాదనీ, రష్యాలోని పరిశీలనా కేంద్రాలలో నిపుణులు, సంఖ్యను పెంచడానికి తాము సమ్మతిస్తామనీ రష్యా ప్రతినిధి తాపరాపిక్కనీ తెలిపారు.

తమ దేశంలోని కేంద్రాల నిర్వహణ అంతా రష్యనుల చేతులలోనే ఉండాలనీ, ఈ కేంద్రాలలో కొంతమంది విదేశీ నిపుణుల నుంచడానికి ఒప్పుకుంటామనీ రష్యా ఇదివరలో నే స్పష్టం చేసింది.

డాక్టర్ ఫూక్స్ విడుదల

లండన్, జూన్ 23: అణ్వస్త్ర రహస్యాలను రష్యాకు అందజేసిన నేరానికి 1950 నుంచి కారాగారవాస శిక్ష అనుభవిస్తున్న బ్రిటిష్ శాస్త్రజ్ఞుడు డాక్టర్ క్లాస్ ఫ్యూక్స్‌ను ఈ వేళ విడుదల చేశాగు. నిర్దోషి అయిన వెంటనే అయన బ్రిటిష్ విమానంలో ఇక్కడినుంచి తూర్పు జర్మనీకు బయలుదేరి వెళ్ళారు.

అధికారభాషగా తెలుగు అమలు

ప్రత్యేకోద్యోగి నియామకం

హైదరాబాదు, జూన్ 24: తెలుగును అధికారభాషగా చేసే కార్యక్రమం నిర్వహణకుగాను సాధారణ పరిపాలనా శాఖలో శెలవునుండి రాగానే శ్రీ పి. పి. జేమ్సును ప్రత్యేకోద్యోగిగా నియమించాగు. విద్యాశాఖలో ప్రత్యేకోద్యోగిగా శ్రీ సయ్యద్ అహమ్మద్ నియామకాన్ని రద్దుచేశాగు.

చెంగుటూరు, మద్రాసు, హైదరాబాదులకు మరల రాక.

మీ బాధలకు కవిరాజ్ దుర్గాదత్త శర్మ, వైద్య వాచస్పతిని సంప్రదించండి.

వీరు మైసూరు, హుస్సేన్, పీలేగా, దావణగెరె, సేలం, పుదుక్కోట, మాయవరం కుంభకోణం, తంజావూరు, తిరుచినాపల్లి, మధుర, తిరునల్వేలి, తిరువేంద్రం, క్విలన్, కొట్టాయం, అలప్పే, ఎర్నాకులం, త్రిచూర్, కాలికట్, పాలఘాట్, కోయంబత్తూరు మొదలుగు నుండి మరల చెంగుటూరు, మద్రాసు, హైదరాబాదులకు వస్తున్నారు.

చెంగుటూరు: ఎతినెల తిరుగు ప్రయాణం 27 (సా॥ 8—7-30) 28 వ తేది (ఉ॥ 7-30 నుండి మ॥ 12-30వరకు) మద్రాసు ఉడిలాండ్స్ హోటల్ నెం. 5 వంపంగి టాంకీ రోడ్ ఫోన్ 2161.

మదరాసు ప్రతినెల తిరుగు ప్రయాణం 28 వ తేది సా॥ (4—7-30) 29 వ తేది (ఉ॥ 7-30 నుండి 11-00) ఉడిలాండ్స్ హోటల్. ఎడ్వర్డ్ ఎలియట్స్ రోడ్ మైలాపూర్ ఫోన్: 86461.

హైదరాబాదు: ప్రతినెల తిరుగు ప్రయాణం 29 వ తేదీ (సా॥ 4-0—7-30 వరకు) 30వ తేదీ (ఉ॥ 7-30 నుండి మ॥ 12-30) తాజ్ మహాలీ హోటల్ కింగ్ కోఠీ రోడ్, ఫోన్ 5591.

సకాలములో చేరుటకు విమానంలో వెళ్లెదరు. సమయం గమనించి క్రింది జబ్బుకు వారి అమూల్య సలహాపొందండి.

గుండెజబ్బు, అతిసారం, అజీర్ణ వ్యాధులు, మూలశంఖు, భగందరము, మతిభ్రమ, నరముల బలహీనం, రక్తదోషాలు, ఉబ్బసం, మూర్ఛ, శీతకుష్ఠు, బోదకాలు, తుంటినొప్పులు.

Navratna Kalpa Pharmacy,
Jullundur City (India)



ఇంజనీరింగు చదువులు

యస్. యస్. యల్. సి. లేక మెట్రిక్యులేషన్ ప్యాసయిన తిప్పిన శ్రీ పురుష విద్యార్థులకు, సివిల్, ఎలక్ట్రికల్ & మెకానికల్ ఇంజనీరింగు, ప్రత్యేక పులలో శిక్షణ మొదలు లోయారు. హాయ్యర్ గ్రేడ్ టెక్నికల్ పరీక్షలకు రేడియో సర్వీసింగులో సిటీ & గిల్డ్స్ పరీక్షలకు శిక్షణ ఇవ్వబడును. ఒకసారు పాయి మనియార్డరు పంపి ప్రాస్పెక్టస్ ఆప్లికేషను ఫారములు తెప్పించుకోవచ్చును. కాలేజి ప్రారంభము. 27-6-59.

ది మోర్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్

గాంధినగరము వాకేశ్వరరావు రోడ్డు, విజయవాడ-2.



RISING SUN BRAND

శరీరారోగ్యాన్ని దారుఢ్యాన్ని రక్షించుకొనడంలో అతి ముఖ్యమైన తొలిమెట్టు మంచి భోజనాన్ని సాధించి కలిగివుండడం. భోజనం సమతూకంగా పుష్టికరంగా విటమిను భరితంగా ఉండాలి. అందులో ప్రోటీనులు, క్రొవ్వు, కార్బోహైడ్రేటులు చక్కని ప్రమాణంలో కలిసివుండాలి. ప్రకృతిసిద్ధ విటమినులతో ఆరోగ్యవంతంగా తయారు చేయబడ్డ రైజింగ్ సన్ బ్రాండు మైదా, సూజి, అట్టాలు, బ్రెడ్డు, బిస్కట్లు, కేకులు, పూరీలు, చపాతీలు మొదలగు వానికి ఆదర్శమైనవి. గోదుమలలో తయారుచేయబడ్డ వంటకాలు పసిపిల్లల ఆరోగ్యానికి ఎంతో మంచిది. అవి అందరికీ అత్యంత రుచ్యంగా ఉంటాయి.

రైజింగ్ సన్ బ్రాండు

మైదా, సూజి

అట్టా

221, గోవిందప్ప నాయక్ వీధి
మదరాసు-1
పోస్టు బాక్సు నెం. 1556
ఫోన్: 31241, 31242, 31243 & 4165
టెలిగ్రాములు: MATHOORAN

మదరాసు
సెంచురీ ఫ్లోర్ మిల్స్ లిమిటెడ్
తయారుచేసినవి



Printed and Published for Nageswara Rao Estates (private) Ltd. by S. Lachchi Krishna at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad. Phone: Madras 2544 & 21747; Hyderabad 5703.